VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 320, పేజీలు - 08
మంగళవారం, మార్చి 5, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర
# ఇక కనిపించదా.?
### తెలంగాణ సీఎం వ్యాఖ్యలపై భారీ చర్చ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జాతీయ రాజకీయాలు ఈ మాట అనగానే దేశం మొత్తం కళ్లకు కదుతుంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ఆసేతు హిమాచలం గురించి నాయకులు చర్చించే అవకాశం జాతీయ రాజీకీయాల్లో సస్పష్టం. ఒకప్పుడు అనేక మంది తెలుగు వారు జాతీయ రాజకీయాలను ప్రభావితం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా మద్రాసు రాష్ట్రం నుంచి కూడా అనేక మంది నాయకులు జాతీయస్థాయిలో ఓ వెలుగు వెలిగారు. అయితే గడిచిన పదేళ్ల కాలంలో జాతీయ రాజకీయాల్లో వన్నెలీనుతున్న తెలుగు వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా ఈ ఐదేళ్ల కాలంలో వేళ్ల మీద లెక్కించుకునే స్థాయిలో నాయకుల సంఖ్య పడిపోవడం గమనార్హం. ఇదే విషయాన్ని తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేతల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టడం ప్రమాదకర సంకేతాలకు నిదర్శనమని ఆయన పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.

#### కాంగ్రెస్ హయాంలో..

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి గడిచిన పదేళ్ల కిందటి వరకు కూడా తెలుగు ప్రాంతానికి చెందిన అనేక మంది నాయకులు జాతీయస్థాయిలో కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఈ దేశాన్ని పాలించారు. ఆయన తర్వాత మళ్లీ ఈ స్థాయిలో ప్రధాని పీఠాన్ని ఎక్కగలిగిన నాయకుడు కనుచూపు మేరలో కనిపించకపోవడం గమనార్హం. ఇక, కేంద్ర మంత్రులుగా పదుల సంఖ్యలో నాయకులు పని చేశారు. అయితే ఇప్పటిలా కాకుండా అప్పట్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న నాయకులుగా జాతీయ పార్టీలు వారిని గౌరవించాయి. ఈ క్రమంలోనే మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, సంజీవరెడ్డి, జైపాల్‌రెడ్డి, పళ్లం రాజు, జేడీ శీలం వంటి నాయకులు గడిచిన 15 ఏళ్ల కాలంలో దేశానికి తెలుగువారిగా సేవలు అందించారు. వీరికి ఏరికోరిపదువులు దక్కడం గమనార్హం. నిజానికి ఎన్టీఆర్ హయాంలో నేషనల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి తెలుగు వారికి దక్కింది. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు హయాంలోనూ ఎన్డీయే కూటమికి సారథ్యం వహించే బాధ్యతలు కూడా వచ్చాయి. ఇక, రాష్ట్రపతి ఎంపిక నుంచి కొన్నికొన్ని మౌలిక నిర్ణయాల్లోనూ తెలుగు వారి పాత్ర ఒకప్పుడు ఉండేది.

#### ప్రాధాన్యం ఇలా..

తెలుగు వారికి పదవులు దక్కేందుకు ఏ పార్టీ కూడా ప్రాధాన్యం తప్పనిసరిగా ఇచ్చిందే కానీ ఏదో సంఖ్యా పరమైన మద్దతు కోసం ఇవ్వాలని ఇవ్వలేదు. అంటే వారిలో ఉన్న సత్తా, ప్రజాభిమానం, జాతీయస్థాయి నాయకత్వ లక్షణాలు వంటివి ద్విగుణీకృతమయ్యాయి. ఇక, 2014 ఎన్నికల తర్వాత బీజేపీతో పొత్తులో ఉన్న కారణంగా రెండు కేంద్ర మంత్రి పదవులు తెలుగు వారికి అందునా తెలుగు దేశం పార్టీ నాయకులకు దక్కాయి. అయితే, వీరి ప్రధాన భూమిక జాతీయ స్థాయిలో ఇనుమడించలేక పోవడం గమనార్హం. కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికీ.. రాష్ట్రస్థాయిలోనే వారు తమను తాము పరిమితం చేసుకున్నారు. కానీ, ఒక పీవీలాగా, సంజీవ రెడ్డి మాదిరిగా, వెంకయ్య నాయుడు తరహాలో బలమైన ముద్రను సంతరించుకోలేక పోయారు. ఇక, ఇప్పుడు కనీసం జాతీయ స్థాయిలో రాణించదగ్గ నాయకులు కనిపించడమే లేదు. ఒకరిద్దరు ఉన్నప్పటికీ వారు కూడా నామమాత్రపు పాత్రలతో పరిమిత రాజకీయాలకే కట్టుబడి పోయారు. ఉదాహరణకు తెలంగాణకు చెందిన గంగాపురం కిషన్‌రెడ్డి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో కేంద్రమంత్రిగా ఉన్నారు. కానీ, ఆయన పరిధి చాలా స్వల్పంగా మారిపోయింది. సలహాలు ఇచ్చేందుకు, సూచనలు చేసేందుకు, విధాన పరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకునేందుకు అవకాశమే లేకుండా పోవడం ఆలోచించాల్సిన విషయం. 6లో

## ఢిల్లీలోని ఆఫీసును ఖాళీ చేయండి
### - ఆమ్ ఆద్మీ పార్టీకి సుప్రీంకోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆమ్ ఆద్మీ పార్టీకి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. న్యూఢిల్లీలోని రౌస్ అవెన్యూలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయాన్ని జూన్ 15 వ తేదీలోగా ఖాళీ చేయాలని ఆ పార్టీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ ప్రదేశాన్ని ఢిల్లీ హైకోర్టు విస్తరణకు కేటాయించినట్టుగా గుర్తించిన సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆమ్ ఆద్మీ పార్టీ తమ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని సుప్రీంకోర్టు గుర్తించింది. న్యాయ అవసరాలకు అనుగుణంగా ఢిల్లీ హైకోర్టులు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఆ స్థలాన్ని కేటాయించినట్లు కోర్టు స్పష్టం చేసింది. దీంతో కార్యాలయాన్ని ఖాళీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో ఆప్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఈ క్రమంలోనే భాగంగానే ఢిల్లీ హైకోర్టుకు కేటాయించిన స్థలంలో ఆప్ కార్యాలయం ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గుర్తించారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోలేరని కోర్టుకు కేటాయించిన భూమిలో ఒక రాజకీయ పార్టీ ఎలా కార్యకలాపాలు నిర్వహిస్తుందని సీజేఐ ప్రశ్నించారు. అక్రమ కట్టడాలన్నింటిని తొలగిస్తామని ప్రజలకు ఉపయోగపడే భూమిని హైకోర్టుకు తిరిగి అప్పగించాలని సీజేఐ నేతత్వంలోని జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. ఇక ఆఫీసులకు 6లో

## బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి
### - మోదీ అంటే పక్కా గ్యారెంటీ అభివృద్ధి



**ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన బీజేపీ విజయసంకల్ప సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులారా నా తెలంగాణ కుటుంబ సభ్యులకు నమస్కారాలు' అంటూ మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇది ఎన్నికల సభ కాదని ఎన్నికల తేదీలు ఇంకా ప్రకటించనే లేదని అన్నారు. వికసిత్ భారత్ కోసం ఇక్కడకు ఇంత మంది రావటం సంతోషంగా ఉందని చెప్పారు.దేశ అభివృద్ధి కోసం రూ.వేల కోట్ల పనులను చేపట్టామని బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతోందని అన్నారు. 15 రోజుల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. 15 రోజుల్లో రెండు ఐఐటీలు, ఓ ట్రిపుల్ ఐటీ, ఒక ఐఐఎం, ఎయిమ్స్‌ను ప్రారంభించినట్లు మోదీ వెల్లడించారు. దేశ అభివృద్ధి కోసం రూ.వేల కోట్ల పనులను చేపట్టామని తెలంగాణలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వికసిత్ భారత్‌పై ఆదివారం మంత్రులు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు.బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని 6లో

## ప్రధాని మోదీ
# మేరా బడే భాయ్
### - ఆదిలాబాద్ ప్రధాని మోదీ సభలో సీఎం రేవంత్

- కేంద్రంతో మేం ఘర్షణ పెట్టుకోమన్న రేవంత్ రెడ్డి
- పెద్దన్నలా తెలంగాణ అభివృద్ధికి సహకరించాలన్న రేవంత్
- కచ్చితంగా హెల్ప్ చేస్తామన్న మోదీ

6లో





## పాతబస్తీకి మెట్రో రైలు

- పాతబస్తీ మెట్రో రైలు పనులకు మార్చి 8న శంకుస్థాపన
- ఈ మార్గంలో మొత్తం 5 మెట్రో స్టేషన్లు
- నాగోల్ నుంచి ఎల్బీ నగర్ మీదుగా ఫలక్‌నుమా వరకు అనుసంధానం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మార్చి 8వ తేదీన ఫలక్‌నుమా వద్ద మెట్రో నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. దాదాపు 5.5 కిలోమీటర్ల మార్గంలో ఎంజీబీఎస్ నుంచి 6లో

## ఎన్నికల వేళ ఏపీ మహిళలకు
# గుడ్ న్యూస్

- మార్చి ఏడో తేదీన అనకాపల్లిలో జగన్ పర్యటన
- వైఎస్ఆర్ చేయూత నిధులు విడుదల చేయనున్న సీఎం
- సీఎం సభ కోసం విస్తృతంగా ఏర్పాటు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. జగన్ ఓటమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఏకం అయ్యాయి. టీడీపీ, జనసేన ఇప్పటికే జత కట్టాయి. బీజేపీ వీరితో కలిసి వస్తుందా లేదా అనేది స్పష్టత రావాల్సి ఉంది. అటు కాంగ్రెస్- వామపక్షాలు కూటమిగా ముందుకొస్తున్నాయి. దీంతో, జగన్ తాను నమ్ముకున్న సంక్షేమం మరోసారి అధికారం ఇస్తుందనే ధీమాతో ఉన్నారు. ఆ సంక్షేమం మరింత ఓట్ బ్యాంక్ పెంచేలా వ్యూహాలు అమలు చేస్తున్నారు.

#### మహిళల ఖాతాల్లో నిధులు

ఏపీలో మరో వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ లోగా సీఎం జగన్ సంక్షేమ పథకాల అమలు వేగం పెంచారు. ఎన్నికల మేనిఫెస్టో పైన కసరత్తు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చే ముందు హామీ ఇచ్చిన మేనిఫెస్టోను ఇప్పటికే 99 శాతం అమలు చేసామని చెబుతున్నారు. ఇక ఈ నెలలోనే వైఎస్సార్ చేయూత నిధుల విడుదలకు సీఎం జగన్ నిర్ణయించారు. మార్చి 7న వైఎస్సార్ చేయూత పథకం నిధుల విడుదలకు సీఎం జగన్ ముహూర్తంగా ఖరారు చేసారు. అనకాపల్లి కేంద్రంగా ఈ పథకం నిధులు విడుదల చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 లక్షల మందికి పైగా మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతోంది. మార్చి 7 నుంచి 20 వరకూ వైయస్సార్ చేయూత కార్యక్రమం 6లో

## పార్లమెంట్ నియోజకవర్గాలపై
# సమీక్షలు
### - నలుగురు అభ్యర్థులను ఖరారు చేసిన కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. తాజాగా, సోమవారం లోక్‌సభ ఎన్నికల కార్యాచరణలో భాగంగా ఖమ్మం, మహబూబాబాద్ నియోజకవర్గాల నేతలతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. 6లో

## టీడీపీ వస్తే వాలంటీర్ వ్యవస్థ
# ఉంటుందా.. ఊడుతుందా
### - పెనుకొండ సభలో తేల్చేసిన చంద్రబాబు

- పెనుకొండలో రా.. కదలిరా బహిరంగ సభ
- వైసీపీపై చంద్రబాబు తీవ్ర విమర్శలు
- వాలంటీర్ల వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు



**పెనుకొండ (ప్రశ్న న్యూస్)** రా.. కదలిరా సభలతో జోరుమీదున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో పర్యటించారు. పెనుకొండలో రా.. కదలిరా పేరిట బహిరంగసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీలో వాలంటీర్ల వ్యవస్థ కొనసాగింపుపై చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు 6లో

## సర్కారు బడిలో చదివి..
# సీఎం కుర్చీలో కూర్చున్న
### - ఎల్బీ స్టేడియంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

- తాను గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ స్కూళ్లలో చదవలేదని చురక
- ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాధనలో విద్యార్థులు, యువత, నిరుద్యోగులది కీలక పాత్ర అన్న ముఖ్యమంత్రి

6లో



# అపోలో హాస్పిటల్స్ అద్భుతం

## - తెలుగు రాష్ట్రాల్లో మొదటి క్యాన్సర్ సెల్ థెరపీ సక్సెస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బ్లడ్ క్యాన్సర్ కండిషన్ తో బాధపడుతున్న పేషెంట్‌కు అపోలో క్యాన్సర్ సెంటర్ హైదరాబాద్, చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్ టి-సెల్ (కార్ -టీ ) థెరపీని విజయవంతంగా నిర్వహించింది. దాంతో క్యాన్సర్ చికిత్సలో మరో మైలు రాయిని చేరుకుంది. భారతదేశంలోని పేషెంట్లకు అందుబాటులో ఉన్న ఇమ్యునోథెరపీలలో ఇది ముఖ్యమైనది. కరీంనగర్‌కు చెందిన 50 ఏళ్ల మహిళ మల్టీపుల్ మైలోమాతో బాధపడుతూ అపోలో కాన్సర్ సెంటర్ వైద్యులను సంప్రదించారు. ఈ సమస్యకు చికిత్స కేవలం కార్-టీ థెరపీ ద్వారానే అందిచగలుగుతామని భావించిన డాక్టర్లు ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని ఈ ప్రొసీజర్ ను ప్రారంభిచారు. కార్ -టీ సెల్ థెరపీని 'లివింగ్ డ్రగ్స్' అని కూడా అంటారు. అఫెరిసిస్ ప్రక్రియ ద్వారా రోగి టీ- కణాలను (క్యాన్సర్ కణాలతో పోరాడే ఒక రకమైన తెల్ల రక్త కణాలు) వేరు చేస్తారు. ఇలా వేరు చేసిన టీ- కణాలను వైరల్ వెక్టార్ పద్ధతి ద్వారా జన్యుపరమైన మార్పులు చేస్తారు. తద్వారా చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్స్ (కార్స్) గా తయారవుతాయి. ఈ కార్స్ అసాధారణంగా ఉన్న క్యాన్సర్ కణాలపై ప్రయోగిస్తారు. ఆ తర్వాత వాటిని కావలసిన మోతాదుకు పెంచి, నేరుగా రోగికి శరీరంలోకి ఎక్కిస్తారని అపోలో కాన్సర్ సెంటర్ హెమటాలజిస్ట్ అండ్ బీఎంటీ స్పెషలిస్ట్ డాక్టర్ పద్మజ లోకిరెడ్డి తెలిపారు. క్యాన్సర్ బాధితులకు కార్ టీ సెల్ థెరఫీ ఓ వరం అని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది రోగుల జీవితాలలో వెలుగులు నింపిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25,000 మంది రోగులకు వైద్యులు ఈ ప్రక్రియ ద్వారా విజయవంతంగా చికిత్సను అందించారని తెలిపారు. కార్ -టీ సెల్ థెరపీ ద్వారా, బి-సెల్ లింఫోమాస్, లింఫోబ్లాస్టిక్ ల్యుకేమియా, మైలోమాస్ లకు కూడా చికిత్సను అందించవచ్చని చెప్పారు. కార్ -టీ సెల్ థెరపీని విజయవంతంగా నిర్వహించిన అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్యులను అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీత రెడ్డి అభినందించారు. ప్రపంచ స్థాయి టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడంలో అపోలో హాస్పిటల్స్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు.

# రామోజీ రావును కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదిలాబాద్ పర్యటనలో పాల్గొన్న అనంతరం నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ చేరుకున్నారు. రామోజీ గ్రూప్ కార్పొరేట్ కార్యాలయంలో రామోజీరావును కలిశారు. సీఎం రేవంత్ రెడ్డికి రామోజీరావు బొకే ఇచ్చి సాదర స్వాగతం పలికారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్న తీరు, ప్రజాపాలన విధానాలపై చర్చించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి రాజకీయాలు కూడా భేటీలో చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో ఈనాడు ఎండీ కిరణ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. కాగా, సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి.. తొలిసారి రామోజీరావును కలవడం గమనార్హం. గతంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీలో రేవంత్ రెడ్డి కీలక నేతగా ఉన్న విషయం తెలిసిందే. నాటి నుంచే రామోజీరావుతో రేవంత్ రెడ్డికి మంచి సంబంధాలున్నాయి. ఈ క్రమంలోనే తాజా భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.కాగా, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు ప్రధాని మోడీ తెలంగాణకు సోమవారం వచ్చిన విషయం తెలిసిందే. ప్రధానితో వేదిక పంచుకున్న సీఎం రేవంత్.. మోడీని బడే బాయ్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సహకారం అవసరమని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.



# 50 వ పాడి పరిశ్రమ సదస్సు 2024

- ముఖ్యఅతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క
- ఇంగ్లీషులో స్పీచ్ అదరగొట్టిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- పాడి పరిశ్రమలపై వరాల జల్లు..!




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో డెయిరీ రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. మాదాపూర్ హైటెక్స్ ప్రాంగణంలో సోమవారం 50వ పాడిపరిశ్రమ సదస్సు-2024ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక నిధులు కేటాయించామని, పాడి రంగం అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పాలు ఉన్న చోటే సంపద ఉంటుందని, తెలంగాణ సంస్కృతి సంప్రదాయంలో పాడి ఉత్పత్తి ఒక భాగమని గుర్తు చేశారు.పాలు పొంగించి శుభాలు పొందాలన్నారు. పాడి ఉత్పత్తి తెలంగాణ ప్రజలకు ఒక సంపద లాంటిదని, తెలంగాణలో పాడి ఉత్పత్తికి ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. ఇందిరా క్రాంతి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం డెయిరీ పరిశ్రమ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క. స్వయం సహాయక సంఘంలో ఉన్నమహిళలకు పాడి ఉత్పత్తిలో భాగస్వామ్యం చేయడానికి ఆర్థికంగా ప్రోత్సాహిస్తున్నామన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి నేతృత్వంలో దేశంలో హరిత, శ్వేత విప్లవానికి పునాదులు వేశారని గుర్తు చేశారు.వ్యవసాయం,పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ఈ వార్షిక బడ్జెట్ లో పెద్దపీట వేశామని గుర్తు చేశారు. రీజినల్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు మధ్యన డెయిరీ ఇండస్ట్రీ క్లస్టర్స్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..50వ డైరీ ఇండస్ట్రీ కాన్ఫరెన్స్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో డైరీ పరిశ్రమ ఉపయోగానికి తగ్గట్లు ఉత్పత్తి లేదన్నారు, డైరీ పరిశ్రమలో నూతన టెక్నాలజీకి తమ ప్రభుత్వం ప్రోత్సహం అందిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో డైరీ ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.పాడి పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలో విధివిధానాలు రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరీ ఎక్స్ పో ప్రతినిధులు, ఎక్జిబిటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయాదా, ప్రైవేటుదా

# ఈ జాగ ఎవరిది.?

- 1913లో స్వయం భూ గా వెలిచిన "ఉజ్జయిని మహంకాళి దేవాలయం లాల్ బజార్.
- 1960 నాటి నుంచి స్థానిక ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండడంతో,
- చూట్టు పక్కల ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకునేవారు
- వందేళ్ల చరిత్ర ఉన్న ఈ గుడికి దేవాదాయ అధికారి నిర్లక్ష్యానికి గుడిమాన్యం అన్యాక్రాంతం అవుతుందని "ఉజ్జయిని మహంకాళి
- దేవాలయం అడక్ కమిటీ అధ్యక్షుడు మురళీ ముదిరాజ్ ఆరోపించారు.
- "తల్లి నీడ కోసం తన ప్రాణాలను బలిదానం చేయడానికైనా వెనుకాడబోమని భక్తులు తీవ్ర ముక్తకంఠంతో నినదించారు. సిఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు.
- అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కమిటీ హెచ్చరించారు.
- 1913 లో భూ యజమాని పెరుమక్క "మహంకాళమ్మ గుడి కోసం "గుంట"స్థలంలో దేవాలయం నిర్మించారు.





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న లాల్ బజార్లో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి చెందిన స్థలం అన్యాక్రాంతం అవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు.1913 లో స్వయంగా అమ్మవారు వెలిచారని అప్పటి నుంచి స్థానికులే కాకుండా చుట్టుపక్కల భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా,కోరిన కోర్కెలు తీర్చే బంగారు తల్లిగా మారిందని భక్తుల నమ్మకం.రానురాను భక్త జనం పెరగడం,గుడి ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతూ రావడంతో దేవాదాయ శాఖ అధీనంలోకి వెళ్లిన విషయం విధితమే.అలా 1913 "ఉజ్జయిని మహంకాళి అమ్మవారిగా దర్శనం ఇస్తున్న తల్లికి ఒక్కసారిగా పలువురు వ్యక్తులు దేవాలయానికి చెందిన స్థలాన్ని కబ్జా చేశారన్న విషయం దేవాదాయ శాఖకు చెందిన అధికారులకు ఫిర్యాదు చేశారు గుడి కమిటీ సభ్యులు.అయిన కూడా దేవాలయం ప్రాంగణంలో నిర్మాణ వ్యర్థాలు వేస్తుండడంతో భయాందోళనలకు గురి అయిన భక్తులు "ఉజ్జయిని మహంకాళి ఆలయానికి చెందిన అధికారి(అస్మదీయులు)ఇతరులతో కుమ్మకు అయ్యాడని దేవాదాయ శాఖ కమిషనర్ కి రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో, నిన్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సంధ్య రాణి, ఇన్స్పెక్టర్, రెవిన్యూ అధికారి అందరూ కలిసి హుటాహుటిన తిరుమల గిరిలో ఉన్న "ఉజ్జయిని మహంకాళి ఆలయానికి చేరుకొని అక్కడ నెలకొన్న పరిస్థితులు పరిశీలించి అలాగే భక్తుల ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు వారి కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించిన అనంతరం సంబంధింత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**దేవాలయ కమిటీ ఛైర్మన్:** "ఉజ్జయిని మహంకాళి ఆలయ కమిటీ ఛైర్మన్ మురళి ముదిరాజ్ 1913 లో అమ్మవారు స్వయంభూగా వెలిచారని,వంద సంవత్సరాల క్రితం భూ యజమాని పెరుమక్క అమ్మ కోసం తన యావదాస్తిని దేవాలయం కోసం వితరణ చేశారు.సుమారు 1:20 గుంటల స్థలాన్ని ఆ తల్లి ఈ తల్లి కోసందారాదత్తం చేస్తే కొంతమందిమసిపూసి మారెడుకాయ చేస్తున్నారని ఆరోపించారు.తిరుమల గిరి రెవెన్యూ రికార్డుల్లో పెరుమక్కకు చెందిన1:20 గుంటల స్థలాన్ని ఆలయం కోసం కేవలం "1" గుంట మాత్రమే ఇచ్చినట్లు పేర్కొనడం నిజంగా హాస్యాస్పదంగా ఉందన్నారు"ఉజ్జయిని మహంకాళి గుడిఅధ్యక్షుడు మురళీ ముదిరాజ్.దయ చేసి ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు మత్తు నిద్ర లేచి వాస్తవాలు బహిర్గతం చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తే అందరికీ తెలుస్తుంది అన్నారు. ఒకవేళ ప్రైవేటు వ్యక్తులు స్వాధీనంలోకి వెళ్తే ఎంత దూరమైనా పోవడానికి స్థానికభక్తులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన మరో సారివిలేకరుల సమావేశంలో వెల్లడించారు.ప్యారసాని శ్యాం కుమార్ వివరణ: సర్వే నెంబర్:21 లోపెరుమక్కకు చెందిన "1:21"గుంటల స్థలం ఉంది.గతంలో తన తాత అయిన ప్యారసాని నర్సింహ్మయ్య సర్వే నెంబర్ లో 21/1 లో 2420 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి న్నట్లు వెల్లడించారు.అనంతరంపెరుమక్కకు చెందిన తనయుడు ఎం.బాబయ్య సంతానం (1) ఎం.హనుమంతు రావు (2) ఎం.మారుతి రావు (3) ఎం.బీ.గోపాల కృష్ణ అప్పట్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.ఏ.కృష్ణ వద్దకు పంచాయతీ పెట్టడంతో న్యాయం జరగలేదు.ఎం.బీ.గోపాల కృష్ణ తమస్థలం కబ్జా చేసడంటూ ప్రత్యేకన్యాయ స్థానం ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్యారబింగ్ (ప్రొబిషన్)యాక్ట్ 1982.ఎల్.జీ.సి నెంబర్:30 ఆఫ్ 2010 లో ఫిర్యాదు చేశారు.గోపాల కృషి వర్సెస్ గౌరీ శంకర్ మధ్య న్యాయ స్థానంలో పదమూడు సంవత్సరాలు వాదోపవాదాలు జరిగిన తర్వాత ధర్మాసనం ఇరువురి సమ్మతితో (కాంప్రమైజ్) మార్కెట్ వ్యాల్యుచెల్లించిన తరువాత స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయాలని సబ్ రిజిస్ట్రార్ కి సూచనలు జారీ చేశారు.ఈ మేరకు బోయిన్ పల్లి సబ్ రిజిస్ట్రార్ స్థల పరిశీలన అనంతరం ప్యారసాని అండ్ అదుర్స్ పై రిజిస్ట్రేషన్ చేసినట్లు శ్యాం కుమార్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అనవసరంగా తమ కుటుంబం పై బుదద జల్లుతే న్యాయస్థానాన్ని ఆశ్రయించిక తప్పదని హెచ్చరించారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికల జోరు

- బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్న నేతలు
- శేరిలింగంపల్లి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడుతా
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హాఫీజ్ పెట్ డివిజన్ రామకృష్ణ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణు రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50మంది ప్రజా నాయకుడి వెంటే నడుస్తామని,కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం గ్రహించి ఈరోజు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మున్సిపల్ శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని,రానున్న రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. హాఫీజ్ పెట్ డివిజన్ అభివృద్ధికి 2009 నుంచి మాపై నమ్మకంతో మా వెంటా నడుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మనెపల్లి సాంబశివరావు,శ్రీనివాస్ గౌడ్, రాంబాబు, నాగేశ్వరరావు, వీరభద్రరావు ,విష్ణు, ఆనంద్ రావు, కేన్నడీ, రామసుబ్బారెడ్డి ,ప్రకాష్, విష్ణు, వెంకట్రామిరెడ్డి, ఉపేందర్, నారాయణ, చంద్రమోహన్, కోటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాస్ రావు, గాంధీ, నరేష్, శివ, కళ్యాణ్, సుమన్, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల రెడ్డి, శశిధర్ రెడ్డి, రంగారావు, ప్రభాకర్, దశరథ్ రామ్, బాషా, అలీ, సాదిక్, రమేష్ బాబు, కృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, నరేందర్ కుమార్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత



మంథని( ప్రశ్న న్యూస్ ) కల్వచర్ల గ్రామంలో కుక్కల చేసిన దాడుల్లో గాయపడిన 2సంవత్సరాల వయస్సు గల చిన్నారి మహావీర్ చౌహాన్ తీవ్రంగా గాయపడడం జరిగింది. తలకి కంటికి బలమైన గాయాలవడం వలన ఇప్పటికే చికిత్స చేయుటకు 3 లక్షల వరకు ఖర్చుయింది. బాబు తండ్రి సెంటినరీ కాలనీలోని ఒక బేకరీలో కూక్ గా పనిచేస్తున్నారు. ఆర్థిక పరిస్థితి చుట్టుపక్కల వారు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే కార్తిక అత్యవసర చికిత్స పరిస్థితిని పలువురికి తెలియజేయగా చలించిన కుందారపు సంతోష్ 5000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే స్పందించిన సంతోష్ ను అభినందిస్తూ,ఇంకా ఎవరైనా సహాయం చేసే వాళ్ళు ఉంటే స్పందించాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్,కళాధర్ రెడ్డి,తీగల శ్రీధర్, గొట్టిముక్కల మల్లేష్, మల్లయ్య ,బుస కనకయ్య,రాజు,సది , కనకరా జ్, ఉత్తమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రతిపక్షాలకే అవినీతి మరకలా....

స్వతంత్ర రాజ్యాంగ సంస్థలుగా ఉండాల్సిన సిబిఐ, ఇడి, ఐటి సంస్థల దాడులు, కేసులు విచారణ, అరెస్టు లు, పని విధానం ప్రస్తుతం సంచలనం కలిగిస్తున్నాయి.ప్రధానిగా మోడీ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఇడి, ఐటి దాడులు ప్రత్యర్థి రాజకీయ పార్టీలపై నిత్యకృత్యమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాదుచివరకు, న్యాయ వ్యవస్థ, చట్టసభల స్వతంత్రను సైతం అనుమానించేలా కొన్నిసంఘటనలు జరుగుతున్నాయి. దేశంలో చురుకైన ప్రత్యర్థులు అందరిపై సిబిఐ, ఇడి, ఐటి దాడులు, కేసులు నిత్యకృత్యం అయ్యాయి.ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రత్యర్థి రాజకీయ పక్షాల ప్రభావిత నేతల్ని ప్రచారానికి దూరం చేయాలన్న వ్యూహం కనిపిస్తుందని, బిజెపిపై 'ఇండియా' కూటమి ఆరోపణగా ఉంది? ఇటీవల జరిగిన సంఘటనలే తీసుకుంటే భూకుంభ కోణం పేరుతో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ఇడి అరెస్టుకు ముందు ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడంతో జార్ఖండ్ రాష్ట్రంలో అధికార సంక్షోభం ఏర్పడింది. జార్ఖండ్ ముక్తి మోర్చాను స్థాపించి గిరిజన ఉద్యమం ద్వారా శిబుసోరెన్ స్వతంత్రంగా జార్ఖండ్‌లో అధికారం లోనికి వచ్చారు.ఆయన కుమారుడే హేమంత్ సోరెన్. కాంగ్రెస్‌తో కలిసి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన హేమంత్ సోరెన్ బిజెపి ప్రత్యర్థిగా ప్రస్తుతం గిరిజన తిరుగుబాటు నేత పేరుతో ఉన్న బిర్సాముండా జైలులో విచారణ ఖైదీగా ఉన్నారు. ఇక ఇదే బాటలో ఎన్నికల ముందు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే కుట్ర జరుగుతోందని ఆప్ ఆరోపించింది. నిజంగా కేజ్రీవాల్ పరిస్థితిని బిజెపి విచారణ పేరుతో భయానకంగా మార్చింది. అవినీతికి వ్యతిరేక ఉద్యమంలో పుట్టిన కేజ్రీవాల్, ఆమ్‌ఆద్మీ పార్టీని పీకల్లోతు అవినీతి కేసుల్లోకి దింపి ఆ పార్టీ రాజకీయ మార్క్‌ను బిజెపి తుడిచివేసిందనే ఆవేదన ఆప్ కార్యకర్తల్లో ఉంది. ఆప్ జాతీయ పార్టీ హోదా పొందడం, పంజాబ్ విజయం తర్వాత ఆప్ పార్టీపైన ఈ రకమైన దాడులు తీవ్రం అయ్యాయనే అనుమానం ఆ పార్టీ నేతలలో ఉంది. ఇంకా చిత్రం ఏమంటే తమ ఎంఎల్ఎలను కొనుగోలు చేసి తమ ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోందని ఆరోపించిన కేజ్రీవాల్, విద్యామంత్రి ఆతీశీలపై బిజెపి కేసుపెట్టి కేంద్రం ఆధీనంలోని పోలీసులను ముఖ్యమంత్రిని విచారించేందుకు పంపడం విశేషం.కేజ్రీవాల్ అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్న కేసు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం. ఇదీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సిఫార్సుల మేరకు సిబిఐ, ఇడి చేపట్టిన కేసులే! వందకోట్ల కుంభకోణం అన్నారే కానీ ఇంత వరకు ఎలాంటి రికవరీలేదు. ఇప్పటికే ఢిల్లీ విద్యా వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో ఏడాదిగా విచారణ ఖైదీగా జైలులో ఉన్నారు. దేశానికే తలమానికంగా వైద్యం ప్రజలకు చేరువ చేసిన మోహళ్ళ క్లినిక్ సృష్టి కర్త సత్యేంద్ర జైన్ ఇడి అండర్ ట్రయల్ ఖైదీగా రెండేళ్ళుగా జైలులో మగ్గుతున్నారు. ఇంకా మరీ విచిత్రం ఏమంటే ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేకుండా చార్జిషీట్‌లో తన పేరు ఉచ్ఛరించారని బహిర్గతం చేసిన ఆయనకు సిబిఐ బహిరంగంగా పొరపాటు జరిగింది అని ఒప్పుకొంది. అయితే ఆయన అటు తర్వాత పార్లమెంటులో మోడీ, అమిత్ షా విదానాలు దుయ్యబట్టారు, సస్పెండ్ అయ్యారు.చివరకు లిక్కర్ కుంభకోణంలో ఉన్న ఓ అప్రూవర్ స్టేట్‌మెంట్ తీసుకుని ఎవరికైతే కేసులో పొరపాటున పేరు ఉచ్ఛరించారని ఒప్పుకున్నారో అదే కేసులో నిజంగానే చేర్చి ప్రస్తుతం విచారణ ఖైదీగా జైలు పాలయ్యారు. ఇక బీహార్‌లో బిబిపికి కొరకరాని కొయ్యగా వున్న లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం దర్యాప్తు సంస్థల వేటలో ఉండనే ఉన్నారు. ఉదాహరణకు కూటమి మారి నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా బిజెపి అండతో అధికారం చేపట్టిన మరుసటి రోజే అంతకు ముందు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ కుమారుడు తేజస్వి యాదవ్‌కు సిబిఐ నోటీసులు ఇచ్చింది. ఇక దేశంలో బిజెపికి వ్యతిరేకంగా వున్న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, తమిళనాడులో ఓ మంత్రి, శివసేన నేత సంజయ్ రౌత్, మమతా బెనర్జీ, సమాజ్ వాది నేత అఖిలేశ్ యాదవ్, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, చివరకు గుజరాత్ గిరిజన నేత వరకు ఈ సంస్థలు కేసులు మోపబడ్డవారే. ఇంతేకాదు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిన మరుక్షణమే వివేక్ వెంకటస్వామిపై సైతం దాడులు జరిగాయి.వీటన్నింటి నేపథ్యంలోనే 'ఇండియా' కూటమి కన్వీనర్ మల్లిఖార్జున ఖర్గే మోడీ మళ్ళీ గెలిస్తే ఎన్నికలనేవి ఉండవు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లా నియంతగా సెటిల్ అవుతారని ప్రమాద హెచ్చరికగా చేశారు. అయితే ఈ కేసులన్నీ చూసినప్పుడు అధికారం అనేది అవినీతికి దగ్గరగా ఉంటుందా! అన్న అనుమానం రాక మానదు. ఇకపోతే ఇవే రాజ్యాంగ సంస్థలు అధికార పక్షం బిజెపిపై ఒక్క కేసు నమోదు కావడం లేదు. అంటే ఆ పార్టీలో అంతానీతిమంతులేనా? అదే ప్రధాని చెప్పకనే చెప్పడానికి ప్రయత్నిస్తున్న వ్యూహంగా కనిపిస్తుంది. అయితే బిజెపి లో వున్న నేతలేం పూర్తిగా నీతిమంతులా అన్న ప్రశ్నలు ఉదయిస్తాయి. గతంలో కాంగ్రెస్ నాయకుడుగా ఉండగా ప్రస్తుత అసోం ముఖ్యమంత్రి హిమంతు బిశ్వాస్ శర్మపై సరస్వతి కుంభకోణం ఉంది. ఆయన బిజెపిలో చేరి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి నీతివంతులయ్యారు? కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యెడ్యూరప్ప పై అవినీతి మరకను బిజెపి చెరిపేసింది.

బిజెపి పార్టీతో సఖ్యతగా వున్న ప్రాంతీయ పార్టీలు సైతం ఎన్ని కేసులు ఉన్నా భద్రంగానే ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై చాలా కేసులు ఉన్నప్పటికీ కోర్టుకు సైతం హాజరు కావడం లేదు. కీలక సమయాల్లో బిజెపికి మద్దతు ఇచ్చి ఆయన భద్రంగానే ఉన్నారు. బిఆర్ఎస్‌పై ఎన్ని ఆరోపణలు వచ్చినా కేంద్ర పెద్దలు మోడీ, అమిత్ షా లు పలు మార్లు కెసిఆర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కానీ ఇడి, సిబిఐ విచారణకు కేంద్రం ఆదేశించింది లేదు. కారణం ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ వ్యతిరేక పక్షంలో ఉండడమే? గతంలో మాదిరిగా మళ్లీ ఏదైనా అవసరం రావచ్చునే బిజెపి ముందు చూపు కావచ్చును. మొత్తం మీద రాజ్యాంగ సంస్థల దాడులు, కేసులు ఎన్నికల ముందు ఎవరు నీతిపరులు, ఎవరు అవినీతి పరులు? తేల్చే అవకాశం, విచారణ తంతు ఇప్పట్లో తేలే అవకాశం లేదు. కానీ ఎన్నికల ముందు ఈ వ్యవహారం కొందరికి మోదం, కొందరికి ఖేదంలా మారింది.

# డెంగ్యూ నుంచి త్వరగా బయటపడేసే ఈ ఫుడ్ ఐటమ్స్ మీకు తెలుసా..?





ప్రతి ఏడాది భారీ సంఖ్యలో జనం డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ బారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..



**1. కొబ్బరి నీళ్లు :** డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. పొప్పడి ఆకుల రసం** పొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి పొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ పొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు** మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.



**4. కివీ ఫ్రూట్** డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు :** వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి.

## యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షనా..?

### జీవనశైలి మార్పులతో నిరోధించుకో..!



మూత్రనాళంలోని ఏదైనా ప్రాంతంలోకి హానికరమైన బ్యాక్టీరియా ప్రవేశించినప్పుడు యూరినరీ ఇన్ఫెక్షన్ గురవుతుంటారు. మహిళల్లో ఈ సమస్య సర్వసాధారణంగా కనిపిస్తుంటుంది. ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారిలో పొత్తి కడుపులో మంట, మూత్రం రంగు మారటం, వెంటవెంటనే మూత్రానికి వెళ్ళటం వంటి లక్షణాలు కనపడతాయి. వెన్నెముక, పొత్తికడుపు కింది భాగంలో నొప్పి కనిపిస్తుంది. పరిశుభ్రత లోపించడం అనేది ప్రధాన కారణమైనప్పటికీ యాంటీ బయోటిక్స్ అధికంగా వాడటం, మూత్రపిండంలో రాళ్లు వంటి వాటితో కూడా యూటీఐ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా యూటీఐ సమస్యను నిరోధించవచ్చునని సెలవిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ సమస్యను ఎదుర్కొంటున్నవారి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఎక్కువ మొత్తంలో నీరు తాగడం ద్వారా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి బ్యాక్టీరియాకు తక్కువ అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. అలాగే ట్రాక్ట్‌లో బ్యాక్టీరియా ఉండకుండా ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు పంపుతుంది. అందుకని రోజులో కనీసం మూడు లీటర్లకు తక్కువ కాకుండా ద్రవాలు తీసుకోవాలి. కొబ్బరి నీరు మరీ మంచిది. బియ్యం నీరు ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించేందుకు సాయపడుతుంది. యూటీఐ సమస్యతో బాధపడుతున్న వారు హై ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవడంపై దృష్టిసారించాలి. అధిక ఫైబర్ ఫుడ్స్ సహజంగా మూత్రాశయం, మూత్రనాళాలను శుభ్రపరుస్తుంది. తద్వారా యూటీఐ సమస్యను నిరోధించుకోవచ్చు. అలాగే మలబద్దకం సమస్యను కూడా నివారించుకోవడంలో సాయపడతాయి. నిత్యం దాదాపు 25 గ్రాముల ఫైబర్ కలిగిన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు, చిక్కుళ్లు తినడం అలవాటు చేసుకోవాలి. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం ద్వారా యూటీఐ సహా అనేక రకాల ఆరోగ్య పరిస్థితులను నివారించుకోవచ్చు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం ద్వారా యూటీఐ ప్రమాదాన్ని తగ్గించేందుకు సాధారణ వ్యాయామాల్ని ఎంచుకోవాలి. శరీర ఉష్ణోగ్రత పెరిగిన సందర్భాల్లో ఈ సమస్య కూడా పెరుగుతుంది. క్రమం తప్పకుండా చేసే వ్యాయామాలతో మూత్రాశయం బలపడి మూత్ర విసర్జన చేసే సమయాన్ని తగ్గిస్తుంది. కొన్ని రకాల ఆహారాలు, పానీయాలు మూత్రనాళానికి చికాకు కలిగిస్తుంటాయి. ఇవి కూడా యూటీఐకి కారణమవుతుంటాయి.

యూటీఐని ప్రేరేపించే ఆహారాలు, పానీయాలను దూరం పెట్టడం చాలా మంచిది. ముఖ్యంగా మసాలా ఆహారాలు, సిట్రస్ పండ్లు, కెఫిన్, బీర్, రెడ్ వైన్, ఇతర ఆల్కహాల్ పానీయాలను దూరం పెట్టాలి.

## వయసు పెరుగుతున్న కొద్దీ పీరియడ్స్‌లో మార్పులు.. ఇలా కనిపెట్టండి




మహిళల్లో పీరియడ్స్ రావడం సహజం. ఈ పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తే అది వారి ఆరోగ్యాన్ని సూచిస్తుందని చెప్పాలి. అయితే, పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం, ఆలస్యం అవడానికి చాలా కారణాలుంటాయి. మహిళల వయసు పెరుగుతున్న కొద్దీ రుతుస్రావ చక్రంలో మార్పులు కనిపిస్తుంటాయి. వయసు పెరిగాక పీరియడ్స్ క్రమబద్ధతలో మార్పు కనిపిస్తూ ఉంటుంది. రక్తస్రావం క్రమరహితంగా కావడం, ఎక్కువ రోజుల పాటు రక్తస్రావం జరుగడం వంటి వాటిని గుర్తించి అర్థం చేసుకునేందుకు పీరియడ్స్‌ను ట్రాక్ చేస్తుండాలి.చాలా మంది మహిళలు పెండ్లి తర్వాత ఎంతో కొంత లావెక్కుతుంటారు. ఇది వారి రుతుక్రమాన్ని ప్రభావితం చేస్తుంది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఎక్కువగా ఉన్నవారిలో ఎండోమెట్రియల్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అయినప్పటికీ, అధిక బీఎంఐ హైపోథాలమస్–పిట్యూటరీ–ఒవారియన్ (హెచ్‌పీఓ) ఆక్సిస్ కార్యాచరణను ప్రభావితం చేస్తుందని సూచించడానికి ఆధారాలు కూడా ఉన్నాయి. అండాల విడుదలకు సహకరించే ఫోలికల్–స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్రావం కోసం ఈ ఆక్సిస్ బాధ్యత వహిస్తుంది.స్ట్రెస్ హార్మోన్స్ పెద్ద వారిలో స్ట్రెస్ హార్మోన్ కార్టిసాల్‌ను శరీరం అధిక స్థాయిలో ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. ఇది పీరియడ్స్ నడిచే విధానాన్ని శాశ్వతంగా మార్చవచ్చు. కొన్నిసార్లు తేలికపాటి నుంచి తీవ్రమైన తిమ్మిర్లు, భారీ రక్తస్రావం లేదా రెండింటికి కూడా కారణంగా నిలుస్తుంది. ఒత్తిడి హార్మోన్లు నిలిచిపోగానే ఈ సమస్యలు కూడా తగ్గిపోతుంటాయి. అయితే ఈ లక్షణాలను స్థిరంగా, ఎక్కువ కాలం పాటు అనుభవిస్తున్నట్లయితే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి. స్ట్రెస్ హార్మోన్స్ పీరియడ్ బ్లడ్ నాణ్యతను కూడా ప్రభావితం చేస్తాయి. అధిక కార్టిసాల్ స్థాయిలు రక్తం మరింత జిగటగా మారేందుకు సహకరించవచ్చు. ఫలితంగా రక్తం సిరల్లో సులభంగా ప్రవహించదు. ప్రతి నెల క్రమం తప్పకుండా అండం ఉత్పత్తి జరుగనిపక్షంలో గర్భం పొందలేరు. అదే వయసు మహిళల్లో అండాశయాలు అండాల ఉత్పత్తికి సిద్ధమయ్యేందుకు తీసుకునే సమయం తగ్గిపోతుంది. అండాల ఉత్పత్తి క్రమం తప్పకుండా మిస్ అయితే పీరియడ్స్‌పై కూడా ప్రభావం చూపుతాయి. ఓవేరియన్ రిజర్వ్ అనేది స్త్రీ తన అండాశయంలో నిల్వ చేసిన గుడ్ల సంఖ్యను సూచిస్తుంది. అండాశయ నిల్వలు ఎక్కువగా ఉన్న స్త్రీలలో పీరియడ్స్ ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది. గర్భాశయ ద్రవం ద్వారా ఈత కొట్టే స్పెర్మ్ ఫలదీకరణ బిందువుల కోసం వెతుకుతాయి. గర్భాశయంలో స్పెర్మ్, గుడ్డు కలిసి ఫలదీకరణం చెందడం ద్వారా పిండం తయారవుతుంది. అయితే మహిళ వయసు పెరిగాక ఇలా జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. అంటే.. అండాశయాలు గుడ్లను ఉత్పత్తి చేస్తూనే ఉంటాయి, కానీ అవి ఫలదీకరణం చేయడానికి సరిపోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నమాట. అండాల ఉత్పత్తి తదుపరి కాలానికి మధ్య ఉండే సమయమే లూటియల్ దశ. ఈ దశ చివరిలో అండాశయం ప్రొజెస్టెరాన్‌ను విడుదల చేస్తుంది.

ఇది గర్భాశయ గోడను చిక్కగా చేయడమే కాకుండా గర్భాశయాన్ని గర్భధారణ కోసం సిద్ధం చేస్తుంది. షార్ట్ లూటియల్ ఫేజ్ అంటే పీరియడ్స్ సైకిల్ చివరలో గర్భాశయ గోడలో ఎక్కువ రక్తం ఉందని అర్థం. ఇది అసాధారణమైన తిమ్మిర్లను కలిగిస్తుంది. పెద్ద వయసు వారిలో షార్ట్ లూటియల్ దశ వంటి మార్పులను గుర్తించవచ్చు. ఈ మార్పుల గురించి తెలుసుకోవడం ద్వారా ఎక్కువ నొప్పి లేదా క్రమరహిత రక్తస్రావం కలిగిన సందర్భాల్లో వైద్యనిపుణులను సంప్రదించేందుకు వీలు చిక్కుతుంది.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



మంథని (ప్రశ్న న్యూస్ )కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్వచర్ల వాస్తవ్యులు గుండా సుధాకర్ వారి కూతుర్లు గుండా మౌనిక, గుండా మానస దాదాపు 35 వేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగ్స్ ని వారి తండ్రి గారి చేతుల మీదుగా స్కూల్ విద్యార్థులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వృత్తిరీత్యా విదేశాల్లో నివసిస్తూ ఉన్న సొంత ఊరు పై మమకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయమని వారికి స్కూల్ యజమాన్యం ,పిల్లల తల్లిదండ్రుల తరఫున గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, గుండా శంకర్ లింగం, కోలిపాక సత్తయ్య, విరబోయిన రాజమౌళి ,ధోంతుల సురేష్, బుస కనకయ్య, అసం రాజు పింగిలి సుధాకర్ స్కూల్ సిబ్బంది సత్యనారాయణ, సుమలత తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్.



భద్రాచలం. (ప్రశ్న న్యూస్) భద్రాచలం పట్టణంలోని చర్లరోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో జ్యోతి ప్రజ్వలన చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ పిల్లలకి తల్లిదండ్రుల యొక్క శ్రమ, వారి ప్రేమ, అనురాగాలు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను పెంచి పెద్ద వారిని వారి అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ ఉంటారని, పెద్దవారైన తర్వాత తల్లిదండ్రులును విడిచి, తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఒంటరిగా వదిలేస్తుశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల, పిల్లల యొక్క ప్రేమానురాగాలు గుర్తుచేసేలా ఈ కార్యక్రమాన్ని శ్రీ చైతన్య పాఠశాలు నిర్వహిస్తునాయన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క పాదాలని పుష్పాలతో పూజించారు. పిల్లలు తమ తల్లిదండ్రులపై ఉన్నప్రేమను చాటుకున్నారు. కొందరు పిల్లలు తల్లిదండ్రులకు చిరు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పిల్లలు వారి పైనా చూపించిన ప్రేమకి ఆనంద భాష్పాలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ వెంకటకృష్ణ, సి బ్యాచ్ ఇన్ ఛార్జ్ కృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

## అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా



మంథని( ప్రశ్న న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ఐటి %ఐ%పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం మంథని మండల%శీ%లోని బట్టుపల్లి గ్రామానికి చెందిన ఓల్లాల పావని కి 2,50,000 ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు ఆసుపత్రి సహాయకులకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది మంజూరు చేపించి అండగా నిలిచినా వారి కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు

# మా సర్వీసుకు గుర్తింపేది యన్.ఎచ్.యం ల్యాబ్ టెక్నిషియన్లు



బీఅర్కె భవన్ (ప్రశ్న న్యూస్) భయంకరమైన వైరస్, బాక్టీరియాలతో పోరాడుతు రోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అడ్డుపెట్టి నేషనల్ హెల్త్ మిషన్ (యన్ ఎచ్ యం) లో పని చేస్తున్న ఉద్యోగులకు వచ్చే పీఆర్సీలో తగు న్యాయం చేయాలని తెలంగాణ యన్.ఎచ్.యం ల్యాబ్ టెక్నిషియన్ ఉద్యోగుల అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ అబ్దుల్ సమీ, ప్రధాన కార్యదర్శి. బూర నరేష్, సంయుక్త కార్యదర్శి పండరి రెడ్డి నేడు బీఅర్కె భవన్లో పీఅర్సీ కమిటీ చైర్మన్.శివకుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత 11వ పీఅర్సీ కి సంబందించి 6 నెలల బకాయలు నేటికి తమకు అందలేదని వెంటనే వాటిని విడుదల చేయాలని కోరారు. అలాగే గత 22 సంవత్సరాలుగా యన్.ఎచ్.ఎం లో పనిచేస్తున్న వారి సర్వీసులను రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా గుర్తించి సీనియారిటీ ప్రకారం పే రివిజన్ అమలు చేయాలని కోరారు. అలాగే రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా భాధ్యతను నిర్వర్థిస్తున్న తమకు 100 శాతం గ్రాస్ సాలరీ (పీఅర్సీ పే - ఎచ్ అర్ పాలసీ) ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇక పంజాబ్, హర్యాణ, మణిపూర్, తమిళనాడు రాష్ట్రాలలో యన్.ఎచ్.యం.లో పనిచేస్తున్న వారందరిని ప్రభుత్వ సర్వీసులో క్రమబద్ధీకరించారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా కేంద్ర అనుబంద విభాగాల్లోని పనిచేస్తున్న వైద్యులు, మాడల్ స్కూల్ సిబ్బందిని క్రమబద్ధీకరించి ల్యాబ్ టెక్నిషియన్లను విస్మరించారని, తమ సర్వీసులను కూడా క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేసారు.

# ప్రజా ప్రతినిధుల పాలన కంటే ప్రత్యేక అధికారుల పాలన మంచిగుంది.

## తక్షణమే స్పందించిన జర్నలిస్టుకు, ప్రత్యేక పాలన అధికారికి ప్రశంసలు





ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. సర్పంచ్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రత్యేక అధికారులను నియమించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఫిబ్రవరి 2 నుంచి ఒక్కో పంచాయతీకి ఒకరిని, లేదా ఒకటికన్నా ఎక్కువ పంచాయతీలను ఓ గ్రూప్గా చేసి వాటిపై ఒక అధికారిని నియమించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నది. తాసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, ఎండీవో, ఎంపీవో తదితర అధికారులు, లేక వీరికి సమానస్థాయి అధికారి, లేక అంతకన్నా ఎక్కువ ర్యాంక్ ఉన్న అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని సూచించింది. పంచాయతీ ఎన్నికలు నిర్వహించేవరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని స్పష్టంచేసింది. తదుపరి ఎన్నికలు నిర్వహించేవరకు తమ పదవీకాలాన్ని పొడిగించాలని కొద్దిరోజులుగా సర్పంచ్లు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలనకే మొగ్గుచూపింది. ప్రభుత్వ ఆదేశానుసారం విధుల్లో చేరిన ప్రత్యేక అధికారులు తమదైన ముద్ర వేసుకుంటున్నారు. సిరిసిల్ల కామరెడ్డి ప్రధాన రహదారి ఓవైపు రగుడు, వెంకటాపూర్ బైపాస్ మరోవైపు అక్కడే వేసిన స్పీడ్ బ్రేకర్లు, ఎప్పుడు రద్దీగా ఉండే రహదారిపై కాంక్రీట్ తీసుకెళ్తున్న వాహనం పై నుండి కాంక్రీట్ ప్రధాన రహదారిపై భారీగా పడింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగించారు. సాయంకాలం కావడంతో కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉండటంతో ప్రశ్న న్యూస్ బ్యూరో జర్నలిస్ట్ విజయ్ బాబుకు సమాచారం ఇవ్వడంతో ప్రత్యేక పాలన అధికారి భూమారెడ్డికి చరవాణి ద్వారా సమాచారం అందించడంతో హుటా హుటిన గ్రామపంచాయతీ సిబ్బందిని పంపి ప్రధాన రహదారిపై పడి ఉన్న కాంక్రీట్ ను తొలగించడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలియడంతోనే స్పందించిన ప్రజా ప్రశ్నా బ్యూరో విజయ్ బాబుకు ప్రత్యేక పాలన అధికారి భూమా రెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీగిరి కొండపైన మల్లన్న వైభవం

- ఆది దంపతులకు తిరుమల తిరుపతి శేషాద్రి నీలాద్రి పట్టువస్త్రాలు సమర్పణ
- స్వామిఅమ్మవార్ల సన్నిధిలో తిరుమల దేవస్థానం ఈఓ ధర్మారెడ్డి
- ఆలయ మర్యాదలతో ప్రత్యేక ఆహ్వానం పలికిన ఈఓ పెద్దిరాజు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )శ్రీ స్వామిఅమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి ఏ.వి.ధర్మారెడ్డి ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది.కాగా ఈ వస్త్ర సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండితులు సంప్రదాయాన్ని అనుసరించి తిరుమల తిరుపతి దేవస్థానం వారికి స్వాగతం పలికారు.అనంతరం ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సంకల్పం పఠించబడింది. ఆ తరువాత పట్టు వస్త్రాలకు పూజాదికాలు నిర్వహించబడ్డాయి. పూజాదికాల తరువాత టి.టి.డి కార్యనిర్వహణాధికారి, వైదిక సిబ్బంది తదితరులు, మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిటిడి కార్యనిర్వహణాధికారివారు ధర్మారెడ్డి



మాట్లాడుతూ జ్యోతిర్లింగస్వరూపుడైన మల్లికార్జున స్వామివారు. మహాశక్తిస్వరూపిణి అయిన భ్రమరాంబాదేవివారికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయములో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.ఇంకా మాట్లాడుతూ శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం తగిన సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డి వారి చక్రపాణిరెడ్డి మరియు కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు శ్రీశైలంలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున శ్రీశైలక్షేత్రంలో అతిథిగృహాన్ని (సత్రాన్ని) నిర్మించాలని కోరడం జరిగిందని, ఈ ప్రతిపాదనను రాబోవు తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మకర్తల మండలి సమావేశంలో ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు.

# మల్లన్న సన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

## మయూర వాహనసేవ పై స్వామి అమ్మవార్ల దర్శనం

## యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నాలుగవ రోజైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం,



కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.
అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి. మయూర వాహనసేవ:ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు మయూరవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో మయూర వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ ఢోల్ థాషా, మహిళా వీరగాసి కన్నడ జానపద కళా ప్రదర్శన, పురుషులు వీరగాసి కన్నడ కళా ప్రదర్శన, కాళికా నృత్యం, జాంజ్పథ, జానపద పగటి వేషాలు, గొరవనృత్యం, బుట్టబొమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి

# ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ :అనురాగ్ జయంతి

## డి.పి.ఓ. భవనం ప్రారంభానికి ఏర్పాట్లు



సిరిసిల్ల ( ప్రశ్న న్యూస్) ఈ నెల 7వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయ(డీపీఓ) భవనం ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలోని డి.పి.ఓ భవనాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం పరిశీలించారు. సి.ఎం. పర్యటన నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. సి ఎం పర్యటించే ప్రదేశాల చుట్టూ మొత్తం పచ్చదనంతో, అనవసరపు చెట్ల పొదలను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులకు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు. ఆనంతరం సిరిసిల్ల లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవనాన్ని పరిశీలించి, అక్కడ చేపట్టాల్సిన పనులపై జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంకు సూచించారు. అలాగే అపెరాల్ పార్క్ లో పారిశ్రామిక వేత్తలకు కేటాయించనున్న షెడ్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణలో జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే రగుడు సమీపం లోని తాటి వనాన్ని పరిశీలించారు. ఈ పర్యటన లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైనీ ఎస్పీ రాహుల్ రెడ్డి, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, అగ్నిమాపక అధికారి వెంకన్న, డీఆర్డీఓ శేషాద్రి, ఏడీ మైన్స్ రఘుబాబు, డీఎస్పీలు భీం శర్మ, నాగేంద్రచారి, టెక్స్టైల్ ఏడీ సాగర్, డీటీసీపీఓ అన్సారీ, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డ సునీల్ ను గెలిపించండి

- టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారాణి



గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మీ బిడ్డ గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గూడూరు నియోజకవర్గానికి, గ్రామాలన్నీ, గూడూరు పట్టణాన్ని, అభివృద్ధి కి కృషి చేయాలని డాక్టర్ పాశం సునీల్ కుమార్ సతీమణి పాశం సంధ్యారాణి పిలుపునిచ్చారు. నల భైరోజుల్లో జరగబోయే ఎన్నికల్లో నియోజకవ ంలోని ప్రజలంతా చేయిచేయి కలుపుదాం.. -సునీలన్నకు అండగా ఉందామని నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సతీ మణి పాశం సంధ్యారాణి తెలిపారు. సోమవా భం పట్టణ పరిధిలోని 15వ వార్డు సం యుక్త నగర్ ప్రాంతంలో స్థానిక నాయకులు దువ్వూ రు రవీంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇం టింటి ప్రచారంలో పాల్గొన్న పాశం సంధ్యా రాణికి స్థానిక నాయకులు, మహిళలు, పాశం అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. గజ పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంత రం ఇంటింటి ప్రచారంలో ప్రతి ఇంటికి వెళు తూ టీడీపీ విడుదల చేసిన సూపర్సిక్స్ కరప త్రాలను పంపిణీ చేస్తూ చేయిచేయి కలిపి టీడీపీ అభ్యర్థి సునీలన్నకు అండగా నిలిచి ప్రతిఒక్కరు ఆశీర్వదించాలని పాశం సంధ్యా రాణి కోరారు. మీ మధ్యనే ఉంటూ మీ కోసమే బ్రతికే తన భర్త - సునీల్ కుమార్ ను ఆశీర్వదించా లన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళలు గౌరవంగా - బ్రతకవచ్చునని, సూపర్ సిక్స్ పథకాలతో ఆ యువకులు, రైతులు, మహిళలు తలెత్తుకుని జీవించవచ్చునని ఆమె తెలిపారు. గూడూరు ్ర పట్టణంలో కోట్ల రూపాయల నిధులతో గత ప్రభుత్వంలో అభివృద్ధి చేసి మునుపెన్నడూ గూడూరు పట్టణం చూడని అభివృద్ధిని పాశం సునీల్కుమార్ చేశారని అలాంటి నాయకుడిని మరోసారి ఆధరించాల న్నారు. అనునిత్యం అందుబాటులో ఉంటూ గూడూరు నడిబొడ్డు న నివసిస్తూ మీ కోసమే పరితపించే పాశం సునీల్ కుమార్కు అండగా నిలిచి అత్యధిక మె జార్టీతో గెలుపును అందించాలని ఆమె కోరారు. పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, నాయ కులువాకిలి ప్రవీణ్, తూపిలిసురేంద్ర, కుమ్మా రు సుమన్, సద్దాం హుస్సేన్, గుండాల భారతి, కోబాక లక్ష్మీ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# "2"నెలల్లో టిపిటి బకాయిలు విడుదల

## - దటీజ్ కాంగ్రెస్ వెన్నెల

- "10" ఏళ్ల లేఖలతో సరిపెట్టినబిజెపి, బిఆరెఎస్
- గెలిచిన "2"నెలలకే రెండు ఎలివేటెడ్ కారిడార్లకు గ్రీన్ సిగ్నల్
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కంటోన్మెంట్ లో రెండు పడకల గదుల్లో అవినీతి త్వరలో బయట పెడుతాం వెన్నెల
- ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు.వాస్తవాలు ప్రజల ముందు పెడుతాం
- రక్షణ శాఖ నుంచి రావాల్సిన సర్వీస్ చార్జీలు 870 కోట్లు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సివిల్ మెంబర్ ఆర్ కె ల వైఫల్యమే
- కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ప్రజలు గత ప్రభుత్వాల తప్పిదాల వల్ల 2వ తరగతి ప్రజలుగా బతుకుతున్నారు.

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజానీకానికి మంచి రోజులు వచ్చాయని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గద్దర్ వెన్నెల తెలిపారు.గత బిఆరెఎస్ ప్రభుత్వం కంటోన్మెంట్ పై వివక్షతో పరిపాలన అందించింది.కేంద్రంలో ఉన్నఎన్డీయే ప్రభుత్వం కూడా స్థానిక ప్రజలకు వరగపెట్టింది ఏమి లేదని, ముఖ్యంగా రక్షణ శాఖ నుంచి రావాల్సిన సర్వీస్ చార్జీలు సుమారు 870 కోట్లు. కేంద్ర కేబినెట్ లో పర్యాటక శాఖ కేంద్ర మంత్రి కొనసాగుతున్న కిషన్ రెడ్డి ఏ నాడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కి రావలసినఎనిమిది వందల డెబ్భై కోట్ల రూపాయలు పై ఏనాడూ నోరు విప్పిన దాఖలాలు లేవన్నారు.అదేవిధంగా బోర్డు సివిల్ మెంబర్ గా గత మూడేళ్లుగాపదవి అనుభవిస్తూ ఏ ఒక్క సారి కూడా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో రావాల్సిన సర్వీస్ చార్జీలు పై మాట్లాడిన సందర్భమే లేదు.ప్రస్తుతం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితిలో లేదని, అన్ని విషయాలు తెలిసినా కూడాబోర్డు కు రూపాయి ఇవ్వకుండాఅడ్డు పడుతున్న కేంద్రానికి రేపు ఓటు అడిగే నైతిక హక్కు లేదని గద్దర్ వెన్నెల పేర్కొన్నారు.స్థానిక జాతి ముద్దు బిడ్డలకు బోర్డులో ఉద్యోగుల నోటిఫికేషన్ లుఉండవు.అదిగాక కారుణ్య నియామకాలు చేపట్టాల్సినరక్షణ శాఖ "72"మందిలో ఇరవై తొమ్మిది మంది కి ఇస్తున్నట్లు సమాచారం.కానీ ఇలాంటి గడ్డు కాలంలోతెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తేఒక్క రోజు వ్యవధిలో టిఎస్ ప్రభుత్వం నుంచి రావాల్సిన టిపిటి బకాయిలు నలభై ఎనిమిది కోట్ల యాభై లక్షలు మంజూరు చేశారు.అది డైనమిక్ సిఎం రేవంత్ రెడ్డి అంటూ పొగడ్తలతో ముంచెత్తారు వెన్నెల. అసలైనవిషయం ఏమిటంటే గత ప్రభుత్వం ఎస్.ఎన్.డి.పి కిందకంటోన్మెంట్ చుట్టు ప్రక్కల నాలాలను అభివృద్ధి చేసి బోర్డును గాలికి వదిలేశారు.ఆ శాపమే మన పాలిట గండంగా మారిందన్నారు.సీతారామపురంలో ఉన్న రామన్న కుంట ఈ రోజు కి అభివృద్ధి కి నోచుకోలేదు, అలాగే తిరుమల గిరిలో ఉన్నచెరువు పరిస్థితి కూడా సేమ్ టు సేమ్.కేంద్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల కోసం175 ఎకరాల భూమిని ఇస్తూనేదాని విలువ 350 కోట్లు ఉంటుందని, రక్షణ శాఖకు చెల్లించాల్సిందే అనడం సరైన విధానం కాదన్నారు.కంటోన్మెంట్ ప్రాంత ప్రజలుభారత దేశ ప్రజలే, ఎందుకు ఇంత వివక్ష.అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్చేతులు మీదుగా వెనుకబడినరజిక సామాజికానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న మూడో వార్డులో ఉన్న సిఖ్ విలేజ్ లో మాడ్రెన్మెకానిజడ్ లాండ్రీ కేంద్రాన్ని (80,14000 నిధులు మంజూరు)ప్రారంభిస్తారు.మహాలక్ష్మి,గృహజ్యోతి పథకం క్రింద నాలుగు కోట్ల నలభై లక్షల రూపాయలు మంజూరు.అలాగే బొల్లారంలోని డైట్ కాలేజీ ప్రారంభోత్సవం.మర్రి కామెంట్స్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసించే ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత పదేళ్లుగా చేసింది ఏమీ లేదన్నారు తెలంగాణ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మర్రి అమరేందర్ రెడ్డి తెలిపారు.నీళ్లు, టిపిటి పై వాసులు చేస్తూ బోర్డుకు రావాల్సిన ఆదాయం.చివరకు కోర్టు మొట్టికాయలు వేస్తే కానీ నిధులు మంజూరు చేయలేదని ఆయన విలేకరులతో పంచుకున్నారు.రేపు జరగబోయే ఎంపీ ఎన్నికల్లో భాజపా, బిఆరెఎస్ పార్టీ ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రక్షణ శాఖ పై ఉందని, నాగపూర్, రాజీవ్ రహదారిపై రెండు ఎలివేటెడ్ కారిడార్ కోసం 175 ఎకరాల భూమిని 350 కోట్లు చెల్లించాలి అనడం నిజంగా సిగ్గు పడాల్సిందే విషయం అన్నారు.



**వికాస్ మంచు:**
కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న 175 ఎకరాల స్థలాన్నిరాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూన్నట్లు రక్షణ శాఖ నిర్ణయాన్ని స్వాగతించిన కంటోన్మెంట్ వికాస్ మంచు సభ్యులు.ఈ నేపథ్యంలో నిన్న తెలంగాణ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్ర నుంచి రావాల్సిన టిపిటి48 కోట్లు రూపాయలు మంజూరు.అలాగే రెండు నెలలు గడవక ముందే అత్యంత కీలకమైన ఎలివేటెడ్ కారిడార్లు కేంద్రం నుంచి ఒకే కావడం, కంటోన్మెంట్ ప్రాంతప్రజల అభివృద్ధి ఆత్మగౌరవం కొరకు సిఎం రేవంత్ రెడ్డి చేసినకృషిని కొనియాడుతూ ఓఎస్డీ అజిత్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేస్తూ కంటోన్మెంట్ బోర్డు ప్రజల పక్షాన వికాస్ మంచు కృతజ్ఞతలు తెలియజేశారు.
అలాగే దేశంలో ఉన్న కంటోన్మెంట్ లు వరుస పెట్టిఒకదాని వెనుక ఒకటి విలీనం అవుతున్న విషయాన్ని గుర్తు చేశారు.రేపు జరగబోయే ఎంపీ ఎన్నికల తరువాత సికింద్రాబాద్ కంటోన్మెంట్ విలీనం పై సిఎం రేవంత్ రెడ్డి ఫోకస్ చేయాలని వికాస్ మంచు సభ్యులు కోరారు.

# ప్రకృతి వ్యవసాయంతో భావితరాలకు ఆరోగ్యం

- ఎంపీడీవో శ్రీనివాసులు
- ప్రకృతి వ్యవసాయం తోనే ఆరోగ్యం.
- ఈవోపీఆర్డి మోహన్
- స్పందన కార్యక్రమం లో ప్రకృతి వ్యసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు



ఓజిలి ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) ప్రకృతి వ్యవసాయం చేసి భావితరాలకు మంచి ఆరోగ్యం అని ఓజిలి ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డి మోహన్ అన్నారు. ఓజిలి ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో సోమవారం స్పందన కార్యక్రమం లో ప్రకృతి వ్యసాయ పద్దతిలో పండించిన ఉత్పత్తుల స్టాల్ ను ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డి మోహన్ స్టాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలను సాగు చేయాలని అన్నారు.ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చునని అన్నారు. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో ఎటువంటి పురుగుల మందులు వాడకుండా ప్రకృతిలో దొరికే ఆకుల కాషాయలతోనే పండించిన ఆహార ఉత్పత్తులను ఈ స్టాల్ లో ఏర్పాటు చెయ్యడం జరిగిందని వివరించారు. ఈ స్టాల్ లో ఆకు కూరలు కూర గాయాలు, దుంపజాతి, తీగజాతి, పండ్లు అందుబాటులో ఉంచుతామణి వివారుంచారు. స్పందన కార్యక్రమం కు వచ్చిన వారు అందరూ ఈ ప్రకృతి వ్యసాయ పద్దతిలో పండించిన ఉత్పత్తులను వినియోగించడం వల్ల వారి వారిలో పోషక విలువలు పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలియచేసారు. ఈ ఉత్పత్తులు సరాసమైనా ధరలకే అందరికి అందుబాటూలో ఉంచుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలోమార్కెటింగ్ ఎన్ ఎఫ్ ఏ మధు డీస్ట్రిక్ట్ మోడల్ మేకర్ వీర రాగయ్య , ఎల్ ఐ జైతున్ బీ,ఎంటితిరుమల ,ధనంజయులు అజిత,యామిని,చంచమ్మ మహేశ్వరి, షబ్న, ప్రశాంతికృష్ణయ్య, గురవయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన ప్రచార వాహనాలను ప్రారంభించిన

## గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్



గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జనసేన కొట్టే ప్రచార రథాలు తిరుపతి జిల్లా గూడూరు పట్టణ పరిధిలోని దివిపాలెం వద్ద గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కొట్టే వారి కార్ల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరు ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల కలయికను రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు . కొట్టేవారు తలపెట్టిన ఈ ప్రచార ర్యాలీ విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు . తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్న సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలు కలిసి ఎన్నికల్లో పనిచేస్తాయని ప్రకటించి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని ఆయనకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కమిటీ రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొట్టే వారి కుటుంబాలను ఐక్యం చేసి జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామని తెలిపారు . కొట్టే ఉదయ భాస్కర్ ఎన్నారై సహకారంతో కొట్టే ఇంటి పేరు కలిగిన పలువు జనసేన పార్టీ నాయకులు కొణిదల వారి విజయం కొట్టే వారి లక్ష్యం అనే నినాదంతో 25 కార్లతో ప్రచారం కార్యక్రమం గూడూరు పట్టణం, చిల్లకూరు, కోట, వాకాడు, కోట మండలాల్లో నిర్వహించడంజరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో "కొణిదెల వారి విజయం-కొట్టే వారి లక్ష్యం".కొట్టే ఉదయభాస్కర్(ఎన్నారై )సహకారం తో జనసేన ప్రచార కార్యక్రమం నిర్వహకులు.కొట్టే వెంకట్రావు (మచిలీపట్నం), కొట్టే సాయి(కాళహస్తి),కొట్టే అశ్వథ్ కుమార్(కదిరి), చిల్లా మహేష్ (కదిరి)జనసేన, మోహన్ ,ఇంద్రవర్ధన్, శివ, బాలు, సుధీర్, కార్తిక్, మహేష్, వంశీ, క్రాంతి, సాయి, శివ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# 2024 కురుక్షేత్ర సంగ్రామమే

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్

- వైసీపీని వీడి టీడీపీలో చేరిన వంద కుటుంబాలు
- వైసీపీని వీడి సైకిలెక్కుతున్న వివిధ వర్గాలు
- గూడూరు వ్యాప్తంగా భారీగా చేరికలు
- సాదరంగా ఆహ్వానిస్తున్న పాశం సునీల్

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలోకి వలసలు వెల్లువలా కొనసాగుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాలు, పట్ట ణాలు తేడా లేకుండా అన్నిచోట్లా వివిధ వర్గాల వారు వైసీపీని వీడి పెద్దసంఖ్యలో సైకిలెక్కుతున్నారు. దీన్నిబట్టి వైసీపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి, వ్యతిరే కత ఆయా వర్గాల ప్రజల్లో ఉన్నదన్న విషయం స్పష్టమవుతోంది. గూడూరు నియోజకవర్గాల్లో ఇప్పటికే టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం ప్రకటిం చింది. దీంతో నియోజకవర్గాలలో అభ్యర్థిత్వం ఖరారైన వారి సమక్షంలో పార్టీలో చేరేందుకు వివిధ వర్గాల వారు ఉత్సాహం చూపుతున్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని 100 కుటుంబాలు సునీల్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు.బాబు షూరిటి %--% భవిష్యత్ కి గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బాగంగా గూడూరు రూరల్ మండలం దివిపాలెం పంచాయతీ నందుదివి పాలెం పంచాయితీ టిడిపి నాయకులు పరిమళ కృష్ణ,పెరిమి కృష్ణ,సన్నీ బోయిన సురేష్,పేరుబోయిన రమణయ్య,బుడతాటి ఉమామహేశ్వరరావు, వెంకయ్య తదితర నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను అందిస్తూ, ఒక్క ఛాన్స్ తో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఎలా నాశనం చేశారో ప్రజలకు వివరించారు. 2024లో కురుక్షేత్ర సంగ్రామం అని అవినీతికి న్యాయానికి జరుగుతున్న పోరాటమని ఈ పోరాటంలో అవినీతిని ఓడించి న్యాయాన్ని గెలిపించాలని చంద్రబాబు నాయుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలను నియోజకవర్గం పరిశీలకులు ఎస్కే కరిముల్లా గారితో కలసి వివరించి 100 కుటుంబాల వైసిపి వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు %ద% నియోజకవర్గ అభ్యర్థి వెంకయ్య, బాబీ, చిట్టెటి రాజేశ్వరి,టి.రమణమ్మ, శేషమ్మ,కిరణ్,రాజేశ్వరమ్మ, దొడ్డగ రమణమ్మ తదితరులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,ఏసుపాక పెంచలయ్య, నరసరాజు, సురేంద్ర, శ్రీపాదం ఉదయ్, దివి పాలెం యువత పవన్, శ్రీను బాబి, నాని, పంచాయతీలోని ఇతర నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైకాపా నేత గుడ్ల వెంకటరెడ్డి



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డినిఓజిలి మండలం బట్ల కనుపూరుగ్రామానికి చెందినవైకాపా నాయకులు గుడ్ల వెంకట్ రెడ్డిసోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూలమాలలు వేసి, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైకాపా నాయకులు గుడ్ల వెంకట్ రెడ్డి ని ఏం వెంకటరెడ్డి ఎలా ఉన్నావ్ అందరూ ఎలా ఉన్నారని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.రానున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని,ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ను, ఓజిలి మండలాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైకాపా జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వెంకటరెడ్డి ఓజిలి మండలాన్ని, సులూరుపేట నియోజకవర్గాన్ని, ఎమ్మెల్యేగా సంజీవన్న ను అత్యధిక మెజార్టీ గెలిపించుకుంటామని ఆయన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తెలియజేశారు. ఆయన వెంట పలువురు వున్నారు.

### జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర

# ఇక కనిపించదా.?

### బీజేపీ హయాంలో..

కేంద్రంలో 2014 నుంచి ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలుగు వారి ప్రాధాన్యాన్ని నానాటికీ తీసికట్టుగా మార్చేసింది. 2019 వరకు కేంద్ర మంత్రిగా ఉన్న వెంకయ్య నాయుడును ఉపరాష్ట్రపతిని చేసిన దరిమిలా తెలుగు వారి గళం జాతీయ స్థాయిలో వినిపించడం తగ్గిపోయింది. ఇక, ఆ తర్వాత మరింతగా తెలుగు వారి ప్రాభవం తగ్గిపోయిందనే చెప్పాలి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 22 మంది ఎంపీలు ఉన్నా వారిలోనూ ఏ ఒక్కరూ బలమైన జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగలేకపోవడం గమనార్హం. దీనికి ప్రధాన కారణం ఉత్తరాది రాజకీయాల డామినేషనేనని అంటారు పరిశీలకులు.

### ఏంటి నష్టం.?

జాతీయ స్థాయిలో బలమైన నాయకులు లేకపోతే ఏం జరుగుతుంది? అనేది కీలక ప్రశ్న. తెలుగు వారి గళం బలంగా వినిపించే అవకాశం లేకపోవడం ప్రధాన లోపంగా మారుతుంది. అంతేకాదు తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి కూడా దిక్కులు చూడాల్సిన పరిస్థితి, విధాన పరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకునే వెసులు బాటు లేకపోవడం వంటి కీలకమైన అంశాల విషయాల్లో తెలుగు వారిపాత్ర మరింత తగ్గిపోతుంది. నిజానికి ఎంపీలుగా ఉన్న వారికి జాతీయ స్థాయిలో బలమైన గళం వినిపించడంతో పాటు జాతీయ రాజకీయాలపై పట్టు పెంచుకునే అవకాశం ఉంది. అయితే ప్రాంతీయ పార్టీల ఆధిపత్యాన్ని అడ్డుకునే రీతిలో జాతీయ పార్టీల వ్యవహార శైలి ఉండడం దీనికి ప్రధాన అవరోధంగా మారింది. దీనిని అధిగమించి జాతీయ స్థాయిలో నాయకులు వెలుగొందిననాడే తెలుగు ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయనడంలో సందేహం లేదు. ఉదాహరణకు కేంద్రంలోఒకప్పుడు చక్రం తిప్పిన వెంకయ్యనాయుడు ఏపీ సహా తెలంగాణ సమస్యలపై ఎవరు వెళ్లినా చెప్పుకొనేందుకు సమయం ఇచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారు. ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాలకు అంతో ఇంతో మేలు జరిగింది. ఇలాంటి వ్యూహాత్మకమైన నాయకుల అవసరం ఎంతో ఉంది.

# ఢిల్లీలోని ఆఫీసును ఖాళీ చేయండి

స్థలం కేటాయింపు కోసం ల్యాండ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాన్ని సంప్రదించాలని ఆప్‌కు సుప్రీంకోర్టు సూచించింది. ఆ విభాగం పార్టీ దరఖాస్తును పరిశీలించి 4 వారాల్లోగా నిర్ణయాన్ని తెలపాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే దేశంలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న కార్యాలయాలు ఖాళీ చేసే సమయాన్ని జూన్ 15 వ తేదీ వరకు ఇచ్చింది. ఈ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. దేశంలోని 6 జాతీయ పార్టీల్లో ఒకటైనా ఆప్‌ను జాతీయ పార్టీ అని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కేటాయింపులు చేయాలేదని కోర్టుకు విన్నవించారు. మరికొన్ని రోజుల్లో దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉన్నందున పార్టీ కార్యాలయం ఖాళీ చేయడానికి జూన్ 15 వ తేదీ వరకు సమయం ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విన్నపానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

కుటుంబ పార్టీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. కుటుంబ పార్టీలో రెండే అంశాలు ఉంటాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని అన్నారు. ఒకటి దోచుకోవడం, రెండోది అబద్ధాలు చెప్పడం ఆ రెండే కుటుంబ పార్టీల సిద్ధాంతాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు జరిగిందేమీ లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగింది అన్న కాంగ్రెస్ ఇప్పుడు ఏం చేస్తోందని ప్రధాని మోదీ ప్రశ్నించారు.తన జీవితం తెరచిన పుస్తకమని మోదీ అంటే పక్కా గ్యారెంటీ అభివృద్ధి అని అన్నారు. తన ఇంటిని వదిలిపెట్టి ఓ లక్ష్యంతో ప్రజల ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఆదివాసీ సమాజం కోసం బీజేపీ కృషి చేస్తుందని ఆదివాసీల గౌరవాన్ని పెంచేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించారు. బీజేపీ రాకముందు ఆదివాసీ మహిళ రాష్ట్రపతి అవుతుందని ఎవరైనా ఊహించారా? అని ప్రశ్నించారు. మోదీ గ్యారంటీపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని మోదీ గ్యారంటీ అంటే కచ్చితంగా నెరవేరుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లకుపైగా లోక్‌సభ స్థానాల్లో గెలుపే తమ లక్ష్యమన్నారు. రాంజీ గోండు పేరుతో హైదరాబాద్‌లో మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని దేశవ్యాప్తంగా ఏడు టెక్స్‌టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించామన్నారు. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, రైతుల కోసం పసుపు బోర్డును ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు.

# ప్రధాని మోదీ మేరా బడే భాయ్

ఆదిలాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా అభివర్ణించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు.

### అభివృద్ధికి  మోదీ హామీ

తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు.

తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. కేంద్రంలో తాము తీసుకన్న నిర్ణయాలతోనే దేశంలో పాతిక కోట్ల మంది పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు మోదీ. పదేళ్లుగా అనేక రంగాల్లో వృద్ధి బాటలో దూసుకెళ్తున్నామని తెలియజేశారు.

### పెద్దన్న మోదీ తెలంగాణకు సహకరించాలి - రేవంత్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్, మోదీని పెద్దన్నగా అభివర్ణించారు గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని అన్నారు రేవంత్. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

### కేంద్ర ఆశయానికి తెలంగాణ సాయం

భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమీని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు రేవంత్. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతక ముందు మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు.

భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తెలంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల తరుపున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధానమంత్రికి తెలంగాణ గవర్నర్ తమిళిసై, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు.

# పాతబస్తీకి మెట్రో రైలు

ఫలక్‌నూమా వరకు ఈ మెట్రో నిర్మాణం ఉంటుంది. ఇందుకోసం సుమారు రూ.2 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. పాతబస్తీకి మెట్రో రైలు అనేది సుదీర్ఘమైన స్వప్నంగా మారింది. ఎన్నో కారణాలతో మెట్రో అక్కడ సాధ్యం కాలేదు. ఎన్నికలకు ముందు మెట్రో విస్తరణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విభిన్న ప్రణాళికలు వేసింది. రాయదుర్గం నుంచి ఎయిర్ పోర్టుకు నిర్మించాని అనుకుంది. పాతబస్తీలో ప్లాన్లు పెండింగ్ లో పడిపోయాయి. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాతబస్తీ మెట్రో ప్రణాళిక  ముందుకు కదిలింది. మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఓవైసీతో పాటు పాతబస్తీ ఎమ్మెల్యేలు మజ్లిస్ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్‌తో రేవంత్ రెడ్డి చర్చించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి  హైదరాబాద్ లోని పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణానికి ముహూర్తం ఫిక్స్ అయింది.  2012లోనే జూబ్లీ బస్ స్టేషన్ నుంచి ఫలక్‌నూమా వరకు పాతబస్తీ మెట్రో నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసారు. కానీ పలు కారణాల వల్ల ఈ మెట్రో నిర్మాణాన్ని ఎంజీబీఎస్ వరకే ఆపేశారు.  పాతబస్తీలో రోడ్డు విస్తరణ చేపట్టడం, నిర్మాణాల కూల్చివేతల వంటి కారణాల వల్ల నిర్మాణ పనుల్లో చాలా ఆలస్యం జరిగింది. డీపీఆర్‌తో పాటు మరికొన్ని పనులు కూడా పూర్తయ్యాయి. కానీ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ మెట్రో నిర్మాణంపై నిర్లక్ష్యం వహించింది. ఇక చివరకి ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించింది. అంతేకాదు ఈ నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించింది. ప్రస్తుతం జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు మెట్రో రాకపోకలు సాగిస్తున్నాయి. అక్కడి నుంచి షిఫా జంక్షన్, పురానీ హవేలీ, ఇత్తెబార్ చౌక్, అలీజాకోట్ల, మీర్ మోమిన్ దర్గా, హరిబౌలి, శాలిబండ, షంషీర్‌గంజ్, అలియాబాద్ మీదుగా ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల మార్గం ఉంటుంది. ఈ మార్గంలో 5 స్టేషన్లు రాబోతున్నాయి. ఎంజీబీఎస్ దాటిన తర్వాత సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్‌గంజ్, ఫలక్‌నుమా స్టేషన్‌లు ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రోను పలు రకాలుగా విస్తరించాలని నిర్ణయించుకుంది.  మియాపూర్ నుంచి పటాన్ చెరు వరకు ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకూ మెట్రోను  విస్తరించనున్నారు. వీటికి సంబంధించిన భూమినాణ్యత పరీక్షించేపనులు కూడా ప్రారంభమయ్యాయి.

# ఎన్నికల వేళ ఏపీ మహిళలకు గుడ్ న్యూస్ జరుగుతుంది.

### చేయూత పథకం అమలు

వైఎస్సార్ చేయూత ఈ పథకం కింద ఇప్పటివరకూ రూ.14,129 కోట్లు అందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో అట్టడుకు వర్గాల్లో వారికి తోడుగా నిలిచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నారు. 45 ఏళ్ల పైబడ్డ ఉన్న మహిళలకు ఏడాదికి రూ.18,750 ఈ పథకం ద్వారా అందిస్తున్నారు. ఈ పథకంలో ఇప్పటివరకు యూనిక్ లబ్ధిదారులు 31,23,466 మంది ఉన్నారు. ఈ సారి ఈ పథకం అమలు సమయంలో సీఎం జగన్ లబ్ధిదారులకు రాసిన లేఖను అందించనున్నారు. ఇక, వచ్చే ఎన్నికలకు సంబంధించి సీఎం జగన్ మేనిఫెస్టో కసరత్తు ముమ్మరం చేసారు. ఈ నెల 10న అద్దంకిలో జరిగే సిద్ధం సభలో ఎన్నికల వరాలు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. రైతులు, మహిళలకు సంబంధించి ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

### రైతులు - మహిళలకు వరాలు

దీంతో, పాటుగా ఎన్నికల హామీల్లో భాగంగా ప్రస్తుతం అందిస్తున్న పెన్షన్ రూ 3 వేల నుంచి దశల వారీగా రూ 4వేలకు పెంపు పైన జగన్ ప్రకటన చేసే అవకాశం ఉంది. అమ్మఒడిలోనూ మరింత మందికి మేలు చేసేలా నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు. మహిళలకు ఆర్దికంగా తోడ్పాటు అందించేలా హామలు ఉండనున్నట్లు సమాచారం. రైతు రుణమాఫీ పైన కసరత్తు జరుగుతోందని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే ఎంత వరకు రుణాల మాఫీపైన హామీ ఇస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే 78.94 లక్షల మందికి వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా రుణ మాఫీ అమలు చేసారు. దీంతో, మొత్తంగా రైతులు - మహిళల ఓట్ బ్యాంక్ సుస్థిరం చేసుకొనే దిశగా సీఎం జగన్ ఈ వారంలో నిర్ణయాలు - అమలు దిశగా అడుగులు వేస్తున్నారు.

# పార్లమెంట్ నియోజకవర్గాలపై  సమీక్షలు

తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వర రావు, కవిత పాల్గొన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీలు, సీనియర్ నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి మొదటి జాబితాను ప్రకటించారు పార్టీ అధినేత కేసీఆర్. నాలుగు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ అధినేత వెల్లడించారు. కరీంనగర్ నుంచి బీ వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత బీఆర్ఎస్ తరపున బరిలో దిగనున్నారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ పెట్టుకుందామని శ్రేణులకు చెప్పారు. నేతలు కలిసికట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదు. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో విసుగు ప్రారంభమైందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారన్నారు కేసీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయి. అంశాల కోసం మనం వెతుక్కోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వమే మనకు ఎజెండా ఇస్తుంది. ప్రభుత్వానికి ప్రతిపక్ష రుచి చూపుదాం. రాబోయే కాలం మనదే అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు కేసీఆర్. గత రెండు రోజులుగా ఆయా లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో చర్చించి, సమష్టి నిర్ణయం ప్రకారం ఏకగ్రీవంగా ఎంపికైన నలుగురు అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. పార్టీ అభ్యర్థులకు అధినేత శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఇలావుంటే, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. ఆయన ఆదివారం కుటుంబసభ్యులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ కీలక సమావేశానికి హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయన కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# టీడీపీ వస్తే వాలంటీర్ వ్యవస్థ ఉంటుందా.. ఊడుతుందా

చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఎవరినీ ఉద్యోగం నుంచి తీసేయమంటూ హామీ ఇచ్చారు. వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్న చంద్రబాబు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అయితే వైసీపీ కోసం మాత్రం పనిచేయకండి అంటూ సూచించారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపైనా, సీఎం జగన్ మీద కూడా చంద్రబాబు సెటైర్లు వేశారు. " మేము అధికారంలో ఉన్నప్పుడు ఐటీ ఉద్యోగాలు ఇచ్చాం. జగన్ ఏమో వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చాడు. ఈ ఐదేళ్లలో వేరే ఉద్యోగాలు వచ్చాయా? టీడీపీ, జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. ఎవరినీ ఉద్యోగాల నుంచి తొలగించం. వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. వైసీపీ కోసం పనిచేయకండి" అంటూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు టీడీపీ, జనసేన పొత్తుపై వస్తున్న విమర్శలను చంద్రబాబు తిప్పికొట్టారు. స్వార్థం కోసం టీడీపీ- జనసేన కలవలేదన్న చంద్రబాబు ఏపీని రక్షించుకునేందుకే తాము పొత్తు పెట్టుకున్నట్లు వివరించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. కియా పరిశ్రమ ద్వారా వేలమందికి ఉద్యోగాలు కల్పించామన్న చంద్రబాబు గొల్లపల్లి రిజర్వాయర్‌ను ఏడాదిన్నరలోనే పూర్తిచేశామన్నారు. సాగునీరు ఇస్తే రాయలసీమ రైతులు బంగారం పండిస్తారన్న చంద్రబాబు అనంతపురం జిల్లాలో బిందు, తుంపర సేద్యం మరింత పెరగాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయంలో టీడీపీతో వైసీపీని పోల్చవద్దని చంద్రబాబు జగన్‌కు సూచించారు రాయలసీమలో కొత్తగా ఏదైనా ప్రాజెక్టు నిర్మించారా అని ప్రశ్నించారు. రాయలసీమకు వైసీపీ ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులు, కంపెనీల గురించి చెప్పాలని నిలదీశారు. అందుకే అభివృద్ధి విషయంలో టీడీపీతో పోల్చుకోవద్దంటూ చంద్రబాబు ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేసే టీడీపీ కావాలో స్కీముల్లో కూడా స్కాములు చేసే జగన్ కావాలో తేల్చుకోవాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**సి. బెలగల్** కోడుమూరు నియోజకవర్గం సి.బెలగల్ మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన రాములమ్మ - శ్రీనివాసులు కుమార్తె అఖిల కు ఒక లక్ష రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కూడా చైర్మన్ శ్రీ హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ డా. అదిమూలపు సతీష్ అందించారు. ఈ సందర్భంగా అఖిల, వీరి తల్లిదండ్రులు రాములమ్మ - శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు వరం లాంటిదన్నారు.. సీఎం జగన్ గారికి రుణపడి ఉంటామన్నారు.

అలాగే ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును  వచ్చేందుకు కృషి చేసిన కూడా చైర్మన్ శ్రీ హర్షవర్ధన్ రెడ్డి ఉ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ డా. అదిమూలపు సతీష్ గార్లకు ధన్యవాదాలు తెలిపారు.. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ పార్టీకి మళ్ళీ పట్టం కట్టుతామని అలాగే కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి అదిమూలపు సతీష్ గారికి ఓటువేసి గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.బెల్ గల్ మండల కన్వీనర్ సోమశేఖర రెడ్డి, సచివాలయ కన్వీనర్ తులసి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ఆంధ్ర ప్రదేశ్‌ను చెత్త రహిత

# రాష్ట్రంగా తీర్చిదిద్దుతా

### - స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ను చెత్త రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ నిర్విరామంగా క్రుషి చేస్తోందని ఆ కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,ఎం.డి గంధం చంద్రుడు తెలిపారు.విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో వారు పాల్గొని అధికారులు, డైరెక్టర్లతో సుదీర్ఘంగా చర్చించారు.విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో పాలక మండలి



సమావేశం జరిగింది.ఈ సమావేశానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ అధ్యక్షత వహించారు.ముందుగా  కొత్తగా ఎంపికైన మార్కాపురం,పిఠాపురం,బద్వేలు డైరెక్టర్లు ఆమెకు పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను ఉంచడమే తమ లక్ష్యమని వివరించారు.అలాగే సంస్ద ఎండి గంధం చంద్రుడు గతేడాది స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సాధించిన ప్రగతిని వివరించారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గతేడాదిలో రాష్ట్రానికి నాలుగు జాతీయ అవార్డులు,రాష్ట్రానికి ఒక అవార్డు లభించాయన్నారు. ఆలిండియా క్లీన్ సిటీలో నాలుగవ ర్యాంక్ గ్రేటర్ విశాఖపట్నంకు,విజయవాడకు ఆరో ర్యాంకు, తిరుపతికి ఎనిమిదో ర్యాంకు,గుంటూరుకు ఫాస్ట్ మూవింగ్ సిటీగా రెండో ర్యాంకు,పులివెందులకు క్లీన్ సిటీగాను,నాలుగు పట్టణ స్దానిక సంస్దలు విజయవాడ,తిరుపతి,గుంటూరు ఐదు స్టార్ సర్టిఫికేషన్ లను పొందామని గంధం చంద్రుడు తెలిపారు.ఇలా సాధించిన ప్రగతిని ఆయన సమావేశంలో వివరించారు.

# సర్కారు బడిలో చదివి.. సీఎం కుర్చీలో కూర్చున్న

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా లెక్చరర్లు, టీచర్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. మొత్తం 5192 మందికి ఆఫర్ లెటర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియమాక పత్రాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవన్నీ ఎల్బీ స్టేడియం వేదికగానే ఇచ్చామని తెలంగాణ చరిత్రలో ఎల్బీ స్టేడియం ఒక ప్రత్యేకతను సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగానే ఎల్బీ స్టేడియంలోనే రైతును రాజుగా చేసే పాలనకు నాంది పడిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రేవంత్ రెడ్డికి ఇంగ్లీష్ భాష సరిగా రాదని తరచూ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఎల్బీ స్టేడియం సాక్షిగా ముఖ్యమంత్రి తిప్పి కొట్టారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి సీఎం అయ్యాయనని పేర్కొన్నారు. మరోవైపు తనకు ఇంగ్లీష్ రాదని కొందరు అవహేళన చేస్తున్నారని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి తాను జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు మీడియంలో చదివినట్లు గుర్తు చేశారు. గుంటూరు, గుడివాడకు వెళ్లి కార్పొరేట్ పాఠశాలల్లో చదవలేదని కౌంటర్ ఇచ్చారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో వేలాది గురుకులాలు నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్నారన్న సీఎం రేవంత్ ఎక్కడా ఆ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించలేదని మండిపడ్డారు. వసతులు లేకుండా అద్దె భవనాల్లో గురుకులాలు నిర్వహించడంతో పేద విద్యార్థులు గత కొన్నేళ్లుగా నానా అవస్థలు పడుతున్నారని విమర్శలు చేశారు. రేషనైలేజేషన్ పేరిట మాజీ సీఎం కేసీఆర్ 6 వేల పాఠశాలలను మూసివేశారని విమర్శలు గుప్పించారు. కులవృత్తులు చేసుకునే వారి పిల్లలు ఆ కుల వృత్తులే చేసుకోవాలని గత ప్రభుత్వం భావించిందని అందుకే పేదలు గొర్రెలు, బర్రెలు, చేపలు మాత్రమే పెంచాలని పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ సమయంలోనే కేసీఆర్ మనవడు పెంచుకుంటున్న పెంపుడు కుక్క చనిపోతే వెటర్నరి డాక్టర్ మీద మాజీ ముఖ్యమంత్రి కేసు పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అంటే కేసీఆర్ ఇంట్లోని పెంపుడు కుక్కకు ఉన్న విలువ ప్రజలకు లేదా అని ఈ సందర్భంగా సీఎం ప్రశ్నించారు. ఇక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో నిరుద్యోగులు, యువత పాత్ర ఎంతో గొప్పదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. వారి త్యాగాలు, బలిదానాలతోనే స్వరాష్ట్ర కల సాకారమైందని ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని యువత భావించిందని కానీ కుటుంబ పాలనలో తెలంగాణ నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదని మండిపడ్డారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల పదవులు ఊడగొడితేనే తమకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ యువత, నిరుద్యోగులు భావించి గత ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని తెలిపారు. వారు అనుకున్నది చేయడంతోనే ఇప్పుడు వారికి ఉద్యోగాలు వస్తున్నాయని వెల్లడించారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**జగిత్యాల** మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘాలు ఐక్యంగా డిమాండ్ చేశాయి.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.వి.ఎల్.ఆర్.గార్డెన్స్ లో జిల్లా మున్నూరు కాపు సంఘము ఆధ్వర్యంలో  విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ తెలంగాణ లో వ్యవసాయమే ప్రధాన వృత్తి గలమున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని  కోరారు., రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని,మున్నూరు కాపు కులం ను బీసీ.డి నుండి తీసి వేసి బీసీ ఏ గ్రూప్ లో చేర్చాల్లన్న డిమాండ్లని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

జిల్లా అధ్యక్షుడు బాదినేని రాజేందర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపులకు సంఘ భవనాలు,హాస్టళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వము స్థలాలు ,నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏడ్ల రవి,సంజీవ్,వొడ్నాల రాజ శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి రాజ్ కుమార్,కోశాధికారి దీటి అంజయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాదా కృష్ణ, కతలాపూర్ మండల అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ,నాయకులు  రాచ కొండ శ్రీరాములు,పడాల తిరుపతి,అడపా గంగారాం,చిట్ల రవీందర్,ఏనుగుల రాజేందర్, భారతపు లింగా రెడ్డి,అంగలి రాజన్న,పుప్పాల ఆశోక్,పుప్పాల నర్సింగా రావు,చిలుక రమేష్, పుప్పాల కిశోర్ కుమార్, తాడెపు రమణ, జిల్లా,మండలాల ప్రతినిధులు  పాల్గొన్నారు.




# శ్రీలీలను వెంకీ కుడుముల పక్కన పెట్టారా?



తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పుడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. గత సంవత్సరం శ్రీలీల చేసిన సినిమాలు వరసగా 'స్కంద', 'భగవంత్ కేసరి', 'ఆదికేశవ; 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' అలాగే ఈ సినిమాలకి కొనసాగింపుగా ఈ సంవత్సరం సంక్రాంతికి 'గుంటూరు కారం' విడుదలైంది. రెండు రోజుల క్రితం నితిన్, వెంకీ కుడుముల సినిమా 'రాబిన్ హుడ్' సినిమా షూటింగ్ గురించి తాజా సమాచారం ఇస్తూ ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు. ఆ ప్రకటన ప్రకారం దర్శకుడు ఇప్పుడు ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ప్రారంభించారు అని తెలిసింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రస్టింగ్‌గా డిజైన్ చేస్తున్నట్టుగా తెలిసింది.

# భీమా విజయం సాధిస్తుంది: గోపీచంద్

ఇప్పుడు మంచి విజయం కోసం ఎదురు చూస్తున్న నటుల్లో గోపీచంద్ ఒకరు. అతనిప్పుడు ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్నారు, కె కె రాధామోహన్ నిర్మాత. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ కథానాయికలుగా నటించారు. మార్చి 8న మహా శివరాత్రి సందర్భంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా ప్రీ విడుదల వేడుక హన్మకొండ వరంగల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కథానాయకుడు గోపీచంద్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత మీ అందరినీ చూడటం చాలా ఆనందంగా వుంది. ఇన్నేళ్ళ నుంచి నన్ను మీ గుండెల్లో పెట్టి చూసుకుంటున్న మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని చెప్పారు. 'భీమా' సినిమా గురించి చెపుతూ, ఈ సినిమా మొదలుపెట్టడానికి మా కో ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు కారణం. ఆయనే దర్శకుడు హర్షని నాకు పరిచయం చేశారు. 'భీమా' అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది, ప్రతి సన్నివేశం చాలా బావుటుంది అని చెప్పారు గోపీచంద్. 'నేను సాధారణంగా ఇలా చెప్పాను... కానీ ఈ సినిమా కేక పుట్టిస్తుంది. అందులో సందేహం లేదు. ఇంత బాగా సపోర్ట్ చేసిన నిర్మాత రాధమోహన్ గారికి ధన్యవాదాలు,' అని చెప్పారు గోపీచంద్. ఈ సినిమాకి సంగీత దర్శకుడు రవి బస్రూర్ అద్భుతమైన సంగీతం ఇచ్చారని అతన్ని కొనియాడారు గోపీచంద్. ఈ 'భీమా' సినిమాకి వేరే లెవల్ లో సంగీతం కొట్టాడు.

అలాగే యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్ లక్ష్మణ్, వెంకట్, రవి వర్మ చాలా ఎక్స్‌ట్రార్డినర్గీ ÷ట్ సీక్వెన్స్ ఇచ్చారని చెప్పారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ ఫైట్స్ గొప్పగా అలరిస్తాయి. అజ్జు చాలా పవర్ ఫుల్ డైలాగ్స్ రాశాడు. తను చాలా మంచి రైటర్ అవుతాడు అని తన సినిమా ఈసారి విజయం సాధిస్తుందని చాలా నమ్మకంగా చెప్పారు గోపీచంద్.

# ఫ్యాన్స్‌కు విందు ఇచ్చిన నటుడు సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నాడు. గతంలో మిగ్‌జాం తుపాను సమయంలో సూర్య ఫ్యాన్స్ వేలమంది బాధితులకు సాయం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వారికి సూర్య విందును ఏర్పాటు చేశారు. గత ఏడాది మిగ్‌జాం తుపాను కారణంగా తమిళనాడు అల్లకల్లోలం అయిన విషయం తెలిసిందే. భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని చెన్నై తదితర ప్రాంతాలు వరదల్లో మునిగిపోయాయి. దీంతో ప్రజల జీవనోపాధిపై ప్రభావం పడింది. వరద నీటిలో ఎంతో మంది పేద ప్రజల గృహాలు కొట్టుకుపోయాయి, ఎంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. వేలాది మంది అన్నం, నీళ్ల లేక ఇబ్బంది పడ్డారు. అయితే ఈ వరదల్లో నష్టపోయిన ప్రజలకు సూర్య, కార్తీలు వెంటనే రూ. 10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు.

ఇక ఈ వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజలకు అండగా ఉండాలని సూర్య తన ఫ్యాన్స్ కు పిలుపునిచ్చాడు. దీంతో మరో ఆలోచన లేకుండా ఫ్యాన్స్ అందరూ వచ్చి సాయం చేశారు. అయితే అభిమానుల సేవలు గుర్తించిన సూర్య.. వారందరినీ ఒక్కసారి కలుసుకోవాలని విందు ఏర్పాటు చేశారు. ఇక ఈ విందులో తన అభిమానులకు స్వయంగా సూర్యనే వడ్డించడం విశేషం. అలాగే గత రెండేళ్లలో పెళ్లి చేసుకున్న దాదాపు 50 మంది అభిమానులను కలుసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 19 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్న తమన్నా



తన నటనతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్నారు నటి తమన్నా. ఆమె సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 19 ఏళ్లు పూర్తయింది. దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నటి కాజల్ అగర్వాల్ శుభాకాంక్షలు చెబుతూ అభిమానులు ఎడిట్ చేసిన తమన్నా పోస్టర్లను షేర్ చేశారు. దీనికి తమన్నా రిప్లై ఇచ్చారు. 'థాంక్యూ కాజు. ఇన్ని సంవత్సరాల నుంచి నాకెంతో మద్దతుగా నిలిచావు. హద్దులు లేనిప్రేమను పంచావు. నీ లాంటి స్నేహితురాలు ఉండడం వల్లే నా కెరీర్ హాయిగా కొనసాగుతోంది. అభిమానుల అద్భుతమైన అంకితభావం, వాళ్ల ఉత్సాహం నాకు రెట్టింపు శక్తినిస్తాయి. మీ అందరికీ నచ్చే చిత్రాలను అందిస్తానని హామీ ఇస్తున్నా. రానున్న సంవత్సరాలు ప్రేమతో నిండిన లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందిస్తాయని ఆశిస్తున్నా' అని రిప్లై ఇచ్చారు. తమన్నా 2005లో హిందీ సినిమా 'చాంద్ సా రోషన్ చెహ్రా'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అదే ఏడాది 'శ్రీ' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అగ్ర హీరోల సరసన నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు వెబ్ సిరీస్‌లలో నటిస్తున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. తెలుగులో 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న 'ఓదెల 2'లో తమన్నా ప్రధాన పాత్రధారిగా నటిస్తున్నారు. అశోక్‌తేజ దర్శకుడు. సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి మధు క్రియేషన్స్ పతాకంపై డి.మధు నిర్మిస్తున్నారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# గీతామాధురి కొడుకు బారసాల



సింగర్ గీతామాధురి తెలుగునాట ప్రత్యేక గుర్తింపు ఉంది. తన హస్కీ వాయిస్‌తో పాడిన పాటలు ఎన్నో అభిమానుల నోట నిత్యం ఎక్కడోచోటా నానుతూనే ఉంటాయి, వినిపిస్తూ ఉంటాయి. 2014లో నటుడు నందును పెళ్లి చేసుకున్న ఆమె తర్వాత ఎక్కువగా ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. 2019లో ఫస్ట్ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ పాపకు దాక్షాయణి ప్రకృతి అని పేరు పెట్టారు. ఇదిలాఉండగా ఈ మధ్యే గీతామాధురి మరోమారు తల్లి అయిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని 'ఫిబ్రవరి 10న మాకు కొడుకు పుట్టాడు.. మా జీవితాల్లోకి ఆనందం తెచ్చాడు..' అంటూ నందు సామాజిక మాధ్యమాల్లో అభిమానులతో పంచుకున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం నందు, గీతా మాధురి జంట తమ కుమారుడికి బారసాల, నామకరణం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి బాబుకు ఎన్టీఆర్ పేరు కలిసొచ్చేలా 'ధృవధీర్ తారక్' అని పేరు పెట్టారు. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి నటులు, సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్స్ కొద్దిమంది ,ఇంకా చాలా మంది సెలబ్రిటీస్, బిగ్‌బాస్ కంటెస్టెంట్స్ ఈ వేడుకకు హజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పెళ్లి సందడితో లగ్గం సినిమా

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం భీమదేవరపల్లి బ్రాంచి సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాలఈ సినిమాకు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సాయి రోనాక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న ఈ సినిమాలో రాజేందప్రసాద్, రోహిణి, ఎల్.బి శ్రీరామ్, సప్తగిరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం, చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మన తెలుగు సంప్రదాయంలోని తెలంగాణ పెళ్లినీ కన్నుల విందుగా చూపించ బోతున్నామని, ప్రతి ఒక్కరు ఈ చిత్రం గురించి మాట్లాడుకుంటారని, కళ్ళ ముందు కొత్త ఎక్స్పీరియన్స్ ను ఉంచే ఈ సినిమా.. కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రం అవుతుందని...' అని దర్శకుడు రమేష్ చెప్పాల నిర్మాత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా.నటుడు డాక్టర్ రాజేందప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది వరకు తెలుగు సాంప్రదాయంలో జరిగే పెళ్లి కాన్సెప్ట్ తో చాలా చిత్రాలు వచ్చాయని, అందుకు భిన్నంగా ఈ లగ్గం సినిమా ఉండ బోతోందని తెలంగాణదనం ఉట్టిపడే విధంగా దర్శకుడు రమేష్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని' అన్నారు. అన్ని రకాల హంగులతో దర్శకుడు లగ్గం యూనివర్స్ ను క్రియేట్ చేయబోతున్నాడని నటి రోహిణి తెలిపింది.



# అక్రమ నిర్మాణాలపై చర్యలు లేవు

## అక్రమ నిర్మాణదారులతో ములకాతైన ఏసీపీ గిరిరాజ్

- మామూళ్లకు బానిసలైన టౌన్ ప్లానింగ్ అధికారులు
- నిబంధనలను బుట్ట దాఖలు చేస్తున్న అక్రమ నిర్మాణాలు
- చూసి చూడనట్లుగా అధికారులు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్
- కార్పొరేటర్ దృష్టికి వచ్చిన చర్యలు లేవు, మౌనమే





**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలోని రహదారులపై చేపడుతున్న అక్రమ నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగ సెక్షన్ ఆఫీసర్ రామచందర్, ఏసిపి గిరిరాజ్ పర్యవేక్షణ లోపంతోనే అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చర్లపల్లి మెయిన్ రోడ్డులో శాంతినికేతన్ స్కూల్ పక్కన నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజకీయ నాయకులతో కాప్ర సర్కిల్ ఏసీబీ గిరిరాజ్ అంతర్గత సెటిల్మెంట్ చేసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని దీనికి సిబ్బంది తోడు కావడంతో నోటీసులు కూడా జారీ చేయలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి అంటే అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారో విజిలెన్స్ అధికారులకే తెలియాలి. కాప్రా సర్కిల్ మెయిన్ రోడ్డులో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను స్థానిక బిజెపి నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకునేనాథుడే కరువయ్యారని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ముసుగులో నాయకులమంటూ అవినీతి అక్రమాలు చేయించడమే ఓ ప్రత్యేక దందాగా మలుచుకొని అవినీతి సొమ్ము సంపాదనకు అధికారులను అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలు చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు కూడా లంచాలు ఇస్తే ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి నియమ నిబంధనలను గాలికే వదిలేస్తున్నారు. చర్లపల్లి డివిజన్ లో అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు విషయం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి తెలిసిన కూడా మౌనం వహించడం వెనుక ఆమె హస్తము ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. పత్రికలో కథనాలు వచ్చిన రాసుకుంటే రాసుకో కొండి నాకేం అన్నట్లుగా జిహెచ్ఎంసి అధికారులు ప్రజాప్రతినిధులు మారడం సిగ్గుచేటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా చర్లపల్లి డివిజన్ పరిధిలో అధికారులు, రాజకీయ నాయకులు అక్రమాలకు పాల్పడుతూ అందిన కాడికి దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాల పై ఏసీపీ గిరిరాజ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల విమర్శలుంన్తున్నాంయి. నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న నిర్మాణాలన్నింటిపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా మామూళ్లు రాని కొన్నిటిపైనే ప్రతాపం చూపిస్తూ ఉన్నారని లంచాలు తీసుకున్న వాటికి కనీసం నోటీసులు కూడా ఇవ్వడం లేదని పత్రికలో కథనాలు వచ్చిన కూల్చివేతలు చేయకుండా అధికారులు మౌనం వహించడం సిగ్గుచేటుగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని వెంటనే కూల్చివేతలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.





ప్రజాప్రశ్న

దోచుకోవడానికే రాజకీయ నాయకులు




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588